

12లో...

## సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరి గుట్ట ఆలయం మూసివేత


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 08, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు





2 లో..

# అతివలదే.. ఆధిక్యత

- జిల్లాలో 6,94,815 మంది ఓటర్లు
- పంచాయతీ తుది ఓటరు జాబితా విడుదల
- ఎంపీటీసీ, జడ్పీటీసి ఓటరు ముసాయిదా జాబితా విడుదల
- జిల్లాలో 235 ఎంపీటీసీలు, 23 జెడ్పీటిసి స్థానాలు
- 1272 పోలింగ్ కేంద్రాలు
- ఈనెల 10న జడ్పీటిసి, ఎంపీటీసీ ఓటరు, పోలింగ్ కేంద్రాల తుది ముసాయిదా జాబితా విడుదల

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమైంది. గ్రామ పంచాయతీలకు సంబంధించి తుది ఓటరు జాబితా ఈ నెల రెండున విడుదల చేసింది. జడ్పీటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఓటరు తుది జాబితా ఈనెల 10న విడుదల చేయనున్నారు. ఈనెల 6న ముసాయిదా జాబితా ఆయా మండల కేంద్రాలలో, ఎంపీటీసీల స్థానాలలో విడుదల చేశారు. జిల్లాలో 475 పాత గ్రామపంచాయతీలు కొత్తగా 11 గ్రామపంచాయతీలు కలుపుకొని 486 ఉన్నాయి. 23 జడ్పీటిసి స్థానాలు 235 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 1272 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు అధికారులు ముసాయిదా జాబితా విడుదల చేశారు. మండలాల వారిగా ఓటర్ల విషయానికి వస్తే జిల్లా వ్యాప్తంగా 6,94,815 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 3,40,743 మంది, మహిళలు 3,54,050 మంది ఇతరులు 22 మంది ఉన్నట్లు ముసాయిదాను ప్రకటించారు. జిల్లాలో మండలాల వారీగా పరిశీలిస్తే మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.



2 లో..

# నేతన్నకు రుణ విముక్తి.. ఎప్పుడో..?

- ఏడాది గడుస్తున్నా ఎదురుచూపులే
- మాఫీ నిధులపై ఆశగా ఎదురుచూస్తున్న నేత కార్మికులు
- జీవో జారీ అయి ఆరు నెలలు
- జాడలేని నిధుల జమ
- బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న లబ్ధిదారులు

భువనగిరి, ప్రభాతవార్త

చేనేత కార్మికులు ప్రభుత్వ హామీపై ఆధారపడి, వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేస్తారని మార్చి 9, 2025న జీవో ఆర్టి నం. 56 ద్వారా ప్రకటించినప్పటికీ, ఆరు నెలలు గడిచినా ఏ ఒక్క కార్మికుని ఖాతాలో రుణమాఫీ నిధులు జమ కాలేదు. ఫలితంగా నేతకార్మికులు బ్యాంకుల



# సిగపట్లు.. ముష్టి యుద్ధాలు

- పోలీసుల పహారలో యూరియా పంపిణీ
- టోకెన్ల విధానం అమలు చేస్తున్న అధికారులు
- రోజంతా క్యూలైన్లలోనే..

భువనగిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

జిల్లాలో యూరియా కోసం రైతుల పోరాటం రోజురోజుకీ తీవ్రమవుతోంది. సిగపట్లు, తోపులాటలు, ముష్టి యుద్ధాలను తలపించే



2 లో..

## అతివలదే ఆధిక్యత

**(మొదటి పేజీ తరువాయి..)**

అతివలే ముందు వరుసలో ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 13,307 మంది అధికంగా ఉన్నారు. జాబితాలను పరిశీలిస్తే స్పష్టమవుతుంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆగస్టు 28న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో డ్రాఫ్ట్ లిస్టు ప్రకటించారు. 29న రాజకీయ పార్టీల నాయకులతో జిల్లా స్థాయిలో, 30న మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించారు. అభ్యంతరాలను స్వీకరించి ఆగస్టు 31 తేదీ నాటికి తొలగింపు ప్రక్రియ పూర్తి చేశారు. సెప్టెంబర్ 2న తుది జాబితాను విడుదల చేశారు. జిల్లాలోని 23 మండలాల్లో 22 మండలాల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఒక్క తిరుమలగిరి మండలంలో తక్కువగా ఉన్నారు. తుంగతుర్తి మండలంలో పురుషులు 17,308, మహిళలు 17308 మంది, మొత్తంగా 34,616 మంది ఓటర్లు ఉన్నారు. తిరుమలగిరి మండలంలో పురుషులు 8925 మంది, మహిళలు 8,874 మంది మొత్తం 17,799 మంది ఓటర్లు ఉన్నారు. సూర్యాపేట మండలంలో పురుషులు 15652 మంది, మహిళలు 15,967 మంది ఇతరులు ఒకరు నమోదయ్యారు. మొత్తంగా 31 620 మంది ఓటర్లు ఉన్నారు. పెన్ పహాడ్ మండలంలో పురుషులు 1632 మంది మహిళలు 17445 మంది మొత్తంగా 34,077 మంది ఓటర్లు నమోదయ్యారు. పాలకవీడు మండలంలో పురుషులు 10358 మంది మహిళలు 11110 మంది మొత్తంగా 21,468 మంది ఓటర్లు నమోదు అయ్యారు. నూతనకల్ మండలంలో పురుషులు 14,503 మంది, మహిళలు 14,563 మంది మొత్తంగా 29,066 మంది ఓటర్లు నమోదు అయ్యారు. నేరేడుచర్ల మండలంలో పురుషులు 10,720 మంది మహిళలు 11422 మంది మొత్తంగా 22వేల 142 మంది నమోదయ్యారు. నాగారం మండలంలో పురుషులు 12,227 మంది, మహిళలు 12,545 మంది ఇతరులు ముగ్గురు మొత్తంగా 24,775మంది ఓటర్లు నమోదు అయ్యారు. నడిగూడెం మండలంలో పురుషులు 12,089 మంది, మహిళలు 12,481 మంది ఇతరులు ఒకరు మొత్తంగా 24,571 మంది ఓటర్లు నమోదయ్యారు. మునగాల మండలంలో పురుషులు 17,695 మంది మహిళలు 18,699 మంది మొత్తంగా 36,394 మంది ఓటర్లు నమోదైంది. మోతె మండలంలో పురుషులు 18,731 మంది మహిళలు 19,087 మంది ఇతరులు నలుగురు మొత్తంగా 37,823 మంది ఓటర్లు నమోదయ్యారు. మేళ్లచెరువు మండలంలో పురుషులు 16,740 మంది మహిళలు 17,746 మంది ఇతరులు ఒకరు మొత్తంగా 34,287 మంది ఓటర్లు నమోదు అయ్యారు. మఠంపల్లి మండలంలో పురుషులు 18,314 మంది మహిళలు 19,349 మంది ఇతరులు ఒకరు మొత్తంగా 37,663 మంది ఓటర్లు నమోదు అయ్యారు. మద్దిరాల మండలంలో పురుషులు 12,569 మహిళలు 12,738 ఇతరులు ఒక్కరు మొత్తంగా 25, 307 మంది ఓటర్లు నమోదయ్యారు. కోదాడ మండలంలో పురుషులు 15,462 మహిళలు 16,418 మొత్తంగా 31 881 మంది ఓటర్లు నమోదయ్యారు. జాజిరెడ్డిగూడెం మండలంలో పురుషులు 12157 మంది మహిళలు 12,458 మొత్తంగా 24,615 మంది నమోదయ్యారు. హుజూర్నగర్ మండలంలో పురుషులు 10287 మహిళలు 10744, మొత్తంగా 21,031 మంది ఓటర్లు నమోదు అయ్యారు. గరిడేపల్లి మండలంలో పురుషులు 22,654, మహిళలు 24,135 మంది ఇతరులు ఏడుగురు మొత్తంగా 46,796 మంది నమోదయ్యారు. చివ్వెంలా మండలంలో పురుషులు 14328 మంది మహిళలు 14882 మంది మొత్తంగా 29,211 మంది ఓటర్లు నమోదయ్యారు. చింతలపాలెం మండలంలో పురుషులు 132 మంది, మహిళలు 13700 మంది మొత్తంగా 26,832 మంది నమోదయ్యారు. చిలుకూరు మండలంలో పురుషులు 15,915 మంది మహిళలు 16,984 మంది మొత్తంగా 32,899 మంది నమోదయ్యారు. ఆత్మకూరు మండలంలో పురుషులు 21 800 మంది మహిళలు 22,252 మంది ఇతరులు ఒక్కరు మొత్తంగా 44,053 మంది నమోదయ్యారు. అనంతగిరి మండలంలో పురుషులు 12,545 మంది మహిళలు 1343 మంది ఇతరులు ఒక్కరు మొత్తంగా 25,889 మంది ఓటర్లు నమోదు అయ్యారు. ఐదు సంవత్సరాల కాలంలో జిల్లాలో ఓటర్ల సంఖ్య పెరిగింది. 2019లో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగినప్పుడు 475 గ్రామపంచాయతీలు ఉన్నాయి.6,10,486 మంది ఓటర్లు నమోదయ్యా రు. కొత్తగా 11 గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయి. దీంతో ఎన్నికల సంఘం ప్రకటించిన తుది జాబితా ప్రకారం జిల్లాలో 6,94,815 మంది ఓటర్లు నమోదయ్యారు. ఐదు సంవత్సరాల కాలంలో జిల్లాలో 84,329 మంది ఓటర్లు పెరిగారు. గ్రామ పంచాయతీలకు సంబంధించి ఓటర్ తుది జాబితా విడుదలైంది. ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల, ఓటర్ల తుది జాబితా ఈనెల 10న ప్రకటించనున్నారు. ఇక ఈ జాబితాల ప్రకారమే ఎన్నికలు జరగనున్నాయి.

## సిగపట్లు.. ముష్టి యుద్ధాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

పరిస్థితుల్లోనే యూరియా పంపిణీ సాగుతుంది. పోలీసులు పహారా కాస్తున్నా పరిస్థితి అదుపులోకి రావడం లేదు.రైతులు పొద్దంతా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి కేంద్రాల ముందు క్యూలైన్లలో నిలబడి ఒక్క బస్తా యూరియా కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది. చౌటుప్పల్, అడ్డగుడూరు,మోత్కూరు, గుండాల మండలాల్లో క్యూలు మరింతగా పెరిగి, తోపులాటలతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పరిస్థితి అదుపులో ఉంచేందుకు పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చక్క దిద్దాల్సిన వాతావరణం నెలకొన్నది.

**రైతుల ఆవేదన...**

అన్నదాతలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవసరానికి సరిపడా యూరియా అందించడం లేదు.ఒక్కో రైతుకు ఒక బస్తా చొప్పున ఇస్తున్నారు. యూరియా లభించక పంటల దిగుబడి నిలిచిపోయింది. ఈ పరిస్థితుల్లో పంటలు ఎలా కాపాడుకోగలమని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.

**మండలాల వారీగా ఇబ్బందులు**

గుండాల, తుర్కపల్లి, రాజాపేట, రామన్నపేట మండలాల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది.వలిగొండ, పోచంపల్లి, ఆత్మకూరు, మోటకొండూరు, ఆలేరు మండలాల్లో యూరియా కోసం బారులు తీరిన రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అవసరానికి సరిపడని సరఫరా కారణంగా కొందరు రైతులు బస్తా కోసం మళ్లీ మళ్లీ కేంద్రాల వద్దకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**అధికారుల నిర్లక్ష్యం..!**

రైతులు ప్రభుత్వం, జిల్లా అధికారుల వైఖరిని తీవ్రంగా తప్పుపడుతున్నారు. సమస్యను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాల్సింది పోయి, ఇప్పుడు యూరియా కొరతకు క్యూలలో నెట్టేస్తున్నారు. సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమాలు తప్పవు అంటూ రైతు సంఘాల ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, అవసరమైన యూరియా సరఫరా కల్పించకపోతే, ఈ సమస్య మరింత తీవ్రమై జిల్లాలో రైతు ఉద్యమాలకు దారితీసే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు

## నేతన్నకు రుణ విముక్తి ఎప్పుడో..?

**(మొదటి పేజీ తరువాయి..)**

ఒత్తిళ్లతో, వడ్డీ పెరుగుదలతో, ఆర్థిక ఒత్తిడితో తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు.జీఓ జారీ జారీ నెలలు గడిచిపోతున్న నిధుల విడుదల ప్రక్రియ మాత్రం ముందుకు సాగడం లేదు . నేటికీ ఏ ఒక్క నేత కార్మికునికి రుణమాఫీ నిధులు జమకు నోచుకోకపోతుండడంతో తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించాలంటూ బ్యాంకుల నుంచి తరచూ తీవ్రఒత్తిళ్లు ఎదురవుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 48 చేనేత సహకార సంఘాలు ఉండగా వాటి పరిధిలో 13,503 మంది నేత కార్మికులు జీవనోపాధి పొందుతున్నారు .ఇందులో 6771 చేనేత మగ్గాలు ఉండగా, 2240 పవర్ లూమ్ జియో ట్యాగ్ చేయబడిన మొగ్గలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా గత సంవత్సరం నిర్వహించిన చేనేత జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం నేత కార్మికులకు రుణమాఫీ నిధులను మాఫీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది . ఏడాది గడిచిపోతున్న రుణమాఫీ నిధులను మాఫీ మాఫీ చేస్తున్నట్లు జీవో విడుదలై ఆరు నెలలు గడిచిపోతున్న రుణమాఫీ ప్రక్రియ ఆశించిన స్థాయిలో ప్రగతి కనిపించడం లేదు. కాగా యాదాద్రి జిల్లాలో నేత కార్మికులు 39 బ్యాంకుల నుంచి సుమారుగా 23 80 మంది చేనేత కార్మికులు 19.25 కోట్ల రుణాలను పొందినట్లు అధికారుల గణాంకాలు వెల్లడైనప్పటికీ, ప్రభుత్వం ప్రకటించిన లక్ష లోపు రుణమాఫీ నిధులకు అర్హులు గా చేనేత జౌళి శాఖ అధికారులు నిర్ధారిస్తూ జిల్లా స్థాయి కమిటీలో ఆమోదించి రాష్ట్రస్థాయి కమిటీకి పంపడం జరిగింది .అయినా నెలలు గడిచిపోతున్న నేటికీ ఏ ఒక్క చేనేత కార్మికునికి ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమకు నోచుకోలేదు.

**బ్యాంకుల ఒత్తిళ్లు..**

రుణమాఫీ ఆలస్యంతో బ్యాంకులు తరచూ వసూలు కోసం నోటీసులు, ఫోన్ కాల్స్ చేస్తున్నారు.వడ్డీ పెరుగుతున్న కారణంగా కొందరి అప్పులు రెట్టింపు అయ్యాయి. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించకపోతుండడంతో లబ్ధిదారుల ఖాతాలు మొండి బకాయి ఖాతాలో నమోదు అవుతున్నాయి.

**నేతకార్మికుల ఆవేదన...**

ప్రభుత్వం మాఫీ చేస్తుందని ఆశ పెట్టాము. కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఖాతాలో లేదు. ఇప్పుడు బ్యాంకులు వసూలు చేయాలని ఒత్తిడులు పెడుతున్నారు. కుటుంబాలు కష్టంలో ఉన్నాయని పలువురు నేత కార్మికులు వాపోతున్నారు.ఇక వృత్తిలో కొనసాగడం కష్టంగా మారిందని, అప్పుల బారం పెరిగి పిల్లల భవిష్యత్తుపై భయపడాల్సిన దుస్థితి నెలకొన్నది. పరిస్థితి ఇలానే మరి కొంతకాలం కొనసాగితే చేనేత వృత్తిని వదిలేసి వేరే ఉపాధి మార్గాలను వెతుక్కోవలసిన పరిస్థితులు క్షేత్ర స్థాయిలో కనిపిస్తున్నాయి.

**నిధుల విడుదల జాప్యంపై వృత్తి ప్రభావం..**

రుణమాఫీ నిధులు ఆలస్యంతో చేనేత రంగానికి నష్టం. కొత్త తరాలు చేనేత వృత్తిలోకి రావడానికి సుముఖత వ్యక్తం చేయడం లేదు.అనేక కుటుంబాలు ఆర్థిక ఒత్తిడితో కొట్టుమిట్టాడుతున్నాయి.నేతకార్మికులు ప్రభుత్వం ఇచ్చిన హామీపై ఆధారపడి, అప్పులు నిలిపి పెట్టారు. ఆరు నెలల తర్వాత కూడా నిధులు లభించకపోవడంతో ఆర్థిక భారంతో, కుటుంబ సమస్యలతో, వృత్తి వదిలే పరిస్థితిలో ఉన్నారు. సమస్య తక్షణ పరిష్కారం కాకపోతే చేనేత రంగం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, కొత్త తరం చేనేతలో కొనసాగడంపై దీర్ఘకాల ప్రభావం పడే అవకాశం ఉంది.

## నేడు జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ**

టేకుమట్ల సెప్టెంబర్ 07 ప్రభాతవార్త:

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల సమస్యల పరిష్కారం కొరకు నేడు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు పెన్షన్లకు 4 వేల నుండి 6 6000 వరకు పెంచాలి అలాగే వృద్ధులకు, వితంతులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు 2000 నుండి 4 వేల వరకు ఇస్తానని చెప్పి గద్దనెక్కిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీలు అమ్ములు పరచలేదని, మోసం చేసిన ప్రభుత్వానికి నేడు జరిగే మహాధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో పెన్షన్ లబ్ధిదారులు హాజరై తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేగొంట్ల శంకర్ మాదిగ, వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు అంబుల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాను విజయవంతం చేయాలి

చిట్యాల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం తలపెట్టనున్న మహా ధర్నాను పింఛన్ దారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు నేరెళ్ల ఓదెలు మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్ ఆధ్వర్యంలో మండలంలోని చల్లగరిగ, జూకల్, అందుకు తండా, ఒంటిప్ప తండా గ్రామాలలో పింఛన్ దారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సీనియర్ నాయకుడు నేరెళ్ల ఓదేలు మాదిగ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు పెన్షన్ లను పెంచుతామని హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో సీఎం చంద్రబాబు నాయుడు పింఛన్ దారులకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచాడని గుర్తు చేశారు. వికలాంగులు, ఇతర చేయుత పింఛన్ దారులైన 50 లక్షల మంది పక్షాన మందకృష్ణ మాదిగ నిలిచి పోరాడడానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే మహాధర్నా కార్యక్రమానికి వికలాంగులు, పింఛన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రూ.32116 పలికిన గణపతి లడ్డువేలం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలోని గణపతి లడ్డు వేలానికి అత్యధిక ధర పలికినట్లు స్థానికులు తెలిపారు. స్థానిక హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాత్రి గణపతి నిమజ్జన వేడుకలు నిర్వహించారు. ముందుగా లడ్డువేలం చేపట్టగా గ్రామానికి చెందిన మైలారం గణేష్ అనే యువకుడు వేలం పాటలో రూ.32116 పలికి లడ్డును కైవసం చేసుకున్నారు. కాగా యువకుడు రికార్డు స్థాయిలో మూడు పర్యాయాలు వేలంలో గణపతి లడ్డును దక్కించుకోవడం జరిగిందన్నారు. లడ్డును దక్కించుకున్న యువకుడి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

**-అక్కల్చెడలో...**

కాగా మండలంలోని అక్కల్చెడ గ్రామంలో నిమజ్జన వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన పడిదెం అనిల్ అనే యువకుడు 18500 వేలం పాడి లడ్డును దక్కించుకున్నారు. అలాగే లక్కీ డ్రాలో ముస్లిం చిన్నారి మహ్మద్ అలైనా గెలుపొంది లడ్డును చేజిక్కించుకుంది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు పులుచేరు రాజేందర్, ఒంటరి అశోక్, పడిదం అనిల్, కరెడ్ల శివ, ఇస్లావత్ స్వామినాయక్, పడిదెం రాకేష్, సురేష్, సుశీల, రాజు, పెండ్యాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీకి జతిన్ యాదవ్ ఎంపిక పట్ల పలువురు హర్షం

పెద్దవూర సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



ఆగస్టు 5 నుంచి 10 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెల్లూరులో నిర్వహించిన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయి అండర్ 19 సిబిఎసి క్లస్టర్ పోటీల్లో నడ్డి జతిన్ యాదవ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించారు .ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ఈనెల సెప్టెంబర్ 9 నుంచి 13 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనుటకు బయలుదేరాడు. సుమారు 50 దేశాలు ఈ పోటీల్లో పాల్గొంటాయి.2024 లోను జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వరుసగా రెండు పర్యాయాలు జాతీయస్థాయిలో అథ్లెటిక్ పోటీలకు ఎంపికవడం జరిగింది. మారుమూల గ్రామానికి చెందిన నడ్డి జతిన్ యాదవ్ జాతీయ జాతీయస్థాయిలో అథ్లెటిక్ రంగంలో ఎంపిక అవడంపై తల్లిదండ్రులు నడ్డి బాలరాజు యాదవ్ అంజలి దంపతులతో పాటు కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

# పాల కార్మికులకు గుర్తింపు కార్డులను అందించాలి

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 7 :



పాలుపట్టే కార్మికులను ప్రభుత్వం గుర్తించి తక్షణమే గుర్తింపు కార్డులను అందజేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని పాడి రైతుల రాష్ట్ర నాయకులు రిక్కల రామాంజిరెడ్డి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవతా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాలియాలో స్థానిక మార్కెట్ యార్డ్ లో జరిగిన మిల్క్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లెల నుండి పాలు పట్టి పట్టణాలలో ప్రతి ఇంటికి అందిస్తున్న కార్మికులను వ్యాపార పరంగా కాకుండా సేవా దృక్పథంగా చూడాలన్నారు. వీరందరికీ పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో శగల కోటేష్, విజయ్ కుమార్, కేతావత్ వెంకటేశ్వర్లు, శీలం లింగయ్య, వెంకన్న, కృష్ణారెడ్డి ,భాస్కర్ రెడ్డి, నేమాని శ్రీను, చిన్న మారయ్య, శివ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బైరు మలయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు కొనసాగించాలి....

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 7

స్వతంత్ర సమర యోధుడు, కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ బైరు మల్లయ్య 5వ వర్ధంతి సందర్భంగా తన స్వగ్రామమైన ఔరవాణిలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం) పార్టీ సీనియర్ నాయకులు ఎన్ఆర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బైరు మల్లయ్య కల్లుగీత కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి వాల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేసేవాడని అన్నారు ప్రభుత్వం గీత కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని, మోకుముస్తాదులు ఇవ్వాలని, గ్రామాలలో తాటి ఈత చెట్లను పెంచాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి కంట్ల మహేశ్వరం, నీరుడు కృష్ణారెడ్డి, ఎడ్ల యాదగిరి రెడ్డి కుటుంబ సభ్యులు బైరు నరేందర్ గౌడ్, భాస్కర్ గౌడ్, అశోక్ గౌడ్, సూర్య గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో నేషనల్ హైవే 65 సర్వీస్ రోడ్డు పనుల్లో నాణ్యత లోపాలు





**ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 7** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామ శివారులో జరుగుతున్న నేషనల్ హైవే65 సర్వీస్ రోడ్డు వెంబడి గుట్ట వద్ద జరుగుతున్న నిర్మాణ పనుల్లో తీవ్ర నాణ్యత లోపాలు బయటపడుతున్నాయి. కింద బెడ్ పగిలిపోయి ఉండడంతో డ్రైనేజీ కాలువల నిర్మాణంలో కొత్త గుణలను వాడకుండా వాడిపడేసిన గుణలను పాతవి వాడుతూ, సరైన ప్రమాణాలు పాటించకుండా మురికి కాలువలు నిర్మిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా, ఈ నిర్మాణ పనుల కారణంగా స్థలాలు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీస్తోంది. నాణ్యత లేకుండా ఇసుక, లేకుండా కంకర, సిమెంట్,మాత్రమే కలుపుతున్నారు. డ్రైనేజీ కాలువ పై మూతలు రెండు రోజుల్లో పగుళ్ల క్రాకులు వచ్చాయి. పనులు చేస్తూ, బాధితులకు ఎటువంటి న్యాయం చేయకపోవడం వల్ల ప్రజలు నష్టపోతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు.ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు వెంటనే ఈ సమస్యలపై దృష్టి సారించి నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా వారిపై చర్యలు తీసుకోవాలని స్థలాలు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# స్వామివారి మహా అన్న ప్రసాదం

నార్కెట్పల్లి ప్రభాకర్ సెప్టెంబర్ 7



ఆదివారం పౌర్ణమి తిథిని పురస్కరించుకొని నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సన్నిధిలో స్వామి వారి మహా అన్న ప్రసాదం కార్యక్రమాన్ని గడగోజు యాదమ్మ ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి సహ కరించిన దాత తాడూరి దత్తాత్రేయ ధర్మపత్ని శ్వేత మంచిర్యాల వాస్తవ్యులు, పంద్ల దాతలు బంధం రామ్మూర్తి ధర్మపత్ని పద్మ నార్కట్ పల్లి వాస్తవ్యులు భక్తులకు మహా అన్నప్రాసదాన్ని అందజేశారు. కార్యక్రమంలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని దేవస్థానం అర్చకులు ఉత్తర పల్లి అనంత చార్యులు నిర్వహించారు. స్వామివారి మహా అన్నప్రసాదం కార్యా నిర్వాహకులు సత్యం ఫౌండేషన్ ఫౌండర్ గడగోజు సత్యనారాయణ చారి మరియు భక్తులు స్వామివారి సేవకులు, తదితరులు పాల్గొన్నారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మహా అన్నప్రసాదం కార్య నిర్వాహకులు: గడగోజు సత్యనారాయణ చారి .9959864811.

# ఏఎస్ఐ ని ఘనంగా సన్మానించిన జామ మసీద్ కమిటీ సభ్యులు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 7:

స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సుబ్బారావు ఉద్యోగరీత్యాఏటూరు నాగారం నుండి కొత్తగూడెం కు బదిలీ కాగా, బదిలీపై వెళుతున్న ఏ.ఎస్.ఐ సుబ్బారావు ను ఆదివారం జామ మసీద్ కమిటీ అధ్యక్షులు అఫ్జల్ పా షా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అఫ్జల్ పాషా మాట్లా డుతూ ఏ ఎస్సై సుబ్బారావు విధి నిర్వహణలోప్రజలతో మమేకమై, ఎ నలేని సేవలు అందించారని, సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు అందించార ని కొని యాడారు. ఈ కార్యక్రమంలో జామమసీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అర్చకులకు గజమాలతో ఘనంగా సన్మానం

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 7



మండలంలోని మాండ్ర గ్రామంలో గణపతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. శనివారానికి11వ రోజులుపూజలు సక్రమంగా నిర్వహించి నందుకు అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు,మణికంఠ చార్యులకు చైతన్య శివాజీ మరియు ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు పెట్టి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమానికి యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేసి స్వామి వారికి మహా నైవేద్యం నివేదించి అర్చకులతో ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో బండ శ్రీకాంత్ రెడ్డి, చేత రాశి సత్యయ్య,దొండ మత్స్యగిరి, గురిజ సత్యనారాయణ,గురిజ అంజయ్య, కన్నెబోయిన శివ,ప్రజ్ఞాపురం బాస్కర్, పున్న వాసుదేవులు,సన్నూరి రాజు రెడ్డి, యంపల్ల ఉపేందర్,పంగ నవీన్,దొండ లక్ష్మయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో పేద ప్రజలకు మేలు

బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు పీక వెంకన్న



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త :** జీఎస్టీ తగ్గింపుతో సామాన్య ప్రజలకు భారీ ఉపశమనం కలుగుతుందని.. ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయాన్ని దేశప్రజలు హర్షిస్తున్నారని బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు పీక వెంకన్న అన్నారు. ఆదివారం చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గింపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12, 28 శాతం పన్ను శ్లాబులను రద్దు చేసి కేవలం 5, 18 శాతం శ్లాబులకు తగ్గించడం విప్లవాత్మక నిర్ణయం అన్నారు. ప్రధాని మోదీ, ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ పేదలపై ఆర్థిక భారం పడొద్దనే ఆలోచనతో నిత్యావసర వస్తువులు, వ్యవసాయ, విద్య రంగాలతోనుపాటు ఔషధాలకు జీఎస్టీలో చాలా తగ్గించిందన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి మోదీ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 22వ తేదీ నుంచి కొత్తవి అమల్లోకి రానున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పున్న విష్ణు, వరికుప్పల నర్సింహ, ఉయ్యాల లింగస్వామి, బూత్ అధ్యక్షులు పీక మహేష్, గంట మల్లేష్, సీనియర్ నాయకులు కోరబోయిన లింగస్వామి, సత్యనారాయణ, శివకోటి లింగయ్య, శివకోటి ప్రవీణ్ సుధాకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప ఆలయం ద్వార బంధనం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం ఆలయ అర్చకులు ద్వార బంధనం చేశారు. మధ్యాహ్నం 1 గంటలకు చేసిన ఈ ద్వార బంధనాన్ని సోమవారం సంప్రోక్షణాది పూజా కార్యక్రమాల అనంతరం ఉదయం 6 గంటలకు భక్తుల దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు.

## యూనియన్ పోరాట ఫలితమే ఇన్సూరెన్స్ పై జీఎస్టి రద్దు

కోదాడ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:




ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ పోరాట ఫలితమే వ్యక్తిగత జీవిత, ఆరోగ్య భీమాలపై ప్రభుత్వం జీఎస్టి రద్దు చేసిందని ఆ యూనియన్ డివిజన్ కార్యదర్శి డి రఘు పేర్కొన్నారు.ఆదివారం స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో జరిగిన కోదాడ,సూర్యాపేట బ్రాంచ్ ల యూనియన్ సంయుక్త సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.సంస్థలో నూతన ఉద్యోగాల నియామకాలను వెంటనే చేపట్టడం తోపాటు,1996 బ్యాచ్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి బాలస్వామి, డివిజన్ నాయకులు జావిద్, కోదాడ, సూర్యాపేట బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు విజయ శంకర్ కన్నయ్య, మోషన్ సింగ్, ప్రభాకర్,సువర్ణ రాణి,ఉపేందర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మునగాల, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో 65వ జాతీయ రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నడిగూడెం మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట తండాకు చెందిన బానోతు సేవ్య (60) రోజు వారి పనిలో భాగంగా తన ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనం పై కూరగాయలను అమ్మేందుకు మునగాల మండలం ముకుందాపురం గ్రామానికి వెళ్లి అనంతరం తిరిగి తన స్వగ్రామానికి వస్తుండగా రోడ్డు దాటుతున్న సమయంలో హైదరాబాదు నుంచి విజయవాడ వైపు వెళుతున్న ఇన్నోవాకారు అతివేగంతో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని మనుమడు భరత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్నోవా డ్రైవర్ హైదరాబాద్ కు చెందిన కొన్విత్ రాజ్ పై కేసు నమోదు చేసి మృతదేహాన్ని కోదాడలో ని ప్రభుత్వ ఆసుపత్రిలో శవ పరీక్ష నిర్వహించి ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

నడిగూడెం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:

జిల్లాలో 40 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా విద్యాశాఖ అధికారులు ఎంపిక చేశారు.ఈనెల 9న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారిని సన్మానించి అవార్డులను అందజేయనున్నారు. ప్రధానోపాధ్యాయుల విభాగంలో కే ప్రభాకర్,కాకమాను వెంకటరెడ్డి,విష్ణుమూర్తి,చీరాల వెంకటరంగ కృష్ణ ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికయ్యారు. స్కూల్ అసిస్టెంట్ ల విభాగం లో ముక్కామల జానకి రాములు,ఆరే వీరారెడ్డి, బయ్యారపు శ్రీదేవి,బుడిగ వీరబాబు,జిల్లేపల్లి జానయ్య, శ్రీపాది ఉపేంద్ర,బూర సైదయ్య గౌడ్, రాజుల లక్ష్మీనారాయణ,కాటమల్లు సోమసుందర్,షామీ బేగం, బొల్ల కవిత, సోమయాజుల సూర్యనారాయణ,కే కృష్ణవేణి,కే శ్రీనివాసరావు, సపావత్ స్వప్న,షేక్ రెహానా బేగం,రువ్వ శ్రవణ్ కుమార్,ముక్క పార్వతి స్వరూపరాణి, జి రామ్‌రెడ్డి, మహమ్మద్ అబ్దుల్ ముబీన్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.సెకండరీ గ్రేడ్ టీచర్స్ విభాగంలో ఎన్ అనసూర్య , షేక్ పీర్ సాహెబ్,పల్లేటి అభినవ్, పొన్నాల వనజ, గౌలీకర్ ఇందిర, బి స్వరూప రాణి,డి సుజాత,వలవోజు సులోచన,ఇందిరాల జ్యోతి, రణబోతు నర్సి రెడ్డి, రణపంగు కనకతార,పి శ్రీధర్,బి భరత్ బాబు,బోళ్ళ గోవిందరెడ్డి,షేక్ షాహిన్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

కోదాడ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుడిబండ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. గుడిబండ గ్రామ శివారులోని ఆంజనేయ స్వామి గుడి సమీపంలో చెట్ల మధ్యలో డబ్బులను పందెం గా పెట్టి పేకాట ఆడుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు అదుపులోకి తీసుకున్నట్లు వారు తెలిపారు.గ్రామానికి చెందినషేక్ జానీ పాషా ,షేక్ పాషా, మహమ్మద్ జానీ, కందరబోయిన ఎల్లయ్య,ఎండి కరీం మరికొందరు కలసి పేకాట ఆడుతుండగా వారిని పట్టుబడి చేసి,వారి వద్ద నుండి 2200 రూపాయల నగదును, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై గోపాల్‌రెడ్డి తెలిపారు.

## రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

నడిగూడెం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:

50శాతం రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు ఇచ్చేందుకు ప్రభుత్వము నిర్ణయించింది.2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాకు రూ. 4.46 కోట్లతో 12 రకాలకు చెందిన 5,765 యూనిట్లు జిల్లాకు మంజూరు చేశారు.అర్హులైన ఎస్సీ,ఎస్టి,మహిళ,చిన్న సన్న కారు రైతులు ఈ నెల 15 లోపు దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. రైతులు తమ ఆధార్‌కార్డులు,పట్టాదార్ పాస్‌పుస్తకం,కుల ధ్రువీకరణ పత్రం, ట్రాక్టర్ పరికరాలకు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ కాగితాల జిరాక్స్ పత్రాలు దరఖాస్తుకు జత చేసి ఆయా మండల వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో దరఖాస్తులను అందజేయాలని అధికారులు తెలిపారు.మిగిలిన వారికి 40 శాతం రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయనున్నారు.దరఖాస్తు చేసుకున్న రైతులను తహసిల్దార్,ఎంపీడీవో,మండల వ్యవసాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో మండల కమిటీ ఎంపిక చేసి జిల్లా అధికారులకు సిఫారసు చేస్తారు.ఆ తర్వాత జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి అర్హులకు యూనిట్లు మంజూరు చేస్తారు.రాయితీపై అందజేసే వ్యవసాయ యంత్ర పరికరాల వివరాలను ఆయా మండలాల వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో సంప్రదించాలని అధికారులు తెలిపారు.

## పోస్టుల భర్తీకి కలగని మోక్షం

నడిగూడెం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:

జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్ పోస్టులు, ఆయా పోస్టులు ఖాళీగా ఉండటంతో ఉన్నవారిపై పని భారం పెరిగింది.కొంతకాలంగా ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఇబ్బందులు కలుగుతున్నాయి. జిల్లాలో 1209 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాలలో 83 టీచర్ పోస్టులు 287 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారము అందించడంలో అంగన్వాడీల పాత్ర ప్రధానమైనది.ఈ క్రమంలో నాలుగు సంవత్సరాలుగా పోస్టులు ఖాళీగా ఉండటంతో ఉన్న వారిపై పని భారం పడుతుంది. టీచర్లు లేని చోట్ల చిన్నారులకు విద్యాబోధన ఇబ్బందిగా మారింది. ప్రభుత్వము పోస్టులు భర్తీ చేయడంలో జాప్యం చేస్తుండడంతో ఇబ్బందులు తీవ్రమవుతున్నాయి. మూడు మాసాల క్రితం కేంద్ర ప్రభుత్వం ఖాళీల భర్తీకి సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేసింది. నోటిఫికేషన్ ఇవ్వకపోవడంతో భర్తీ చేయడంలో ఆలస్యం అవుతుంది. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాగానే ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని సంబంధిత శాఖ అధికారులు పేర్కొన్నారు.

## ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించిన యువకుడు

గరిడేపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:



గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన 19 సంవత్సరాల యువకుడు దినేష్ రెడ్డి ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించాడు. దినేష్ రెడ్డి నల్గొండ పట్టణంలోని రామయ్య డిఫెన్స్ అకాడమీలో ఇంటర్ చదువుతూ డిఫెన్స్ పై కోచింగ్ తీసుకున్నారు. ఇంటర్ పూర్తి చేసిన అనంతరం గత మే నెలలో ఆల్ ఇండియా నేవీ ఎస్ ఎస్ ఆర్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షలో పాల్గొనగా ఆగస్టు నెలలో వచ్చిన ఫలితాల్లో దినేష్ రెడ్డి సీనియర్ సెకండరీ రిక్రూట్ అయ్యారు.దినేష్ రెడ్డి మధ్య తరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి. అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నారాయణ సైదిరెడ్డి రజిత కుమారుడైన దినేష్ రెడ్డి నేవీలో ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఒడిస్సా లోని ఐ ఎన్ ఎస్ చిలకలు ఈనెల 16వ తేదీన రిపోర్ట్ చేయాల్సి ఉందని దినేష్ రెడ్డి తెలిపారు. ఆయన ఎంపిక పట్ల రామయ్య డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ రామయ్య, శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్, మాజీ సర్పంచ్ చిలుక కాశయ్య, గ్రామ పెద్దలు, గ్రామస్తులు బంధువులు దినేష్ రెడ్డిని అభినందిస్తూ ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామయ్య డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ రామయ్య మాట్లాడుతూ డిఫెన్స్ అకాడమీ నుంచి ప్రతి ఏడాది అత్యధిక సంఖ్యలో ఇండియన్ నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ లలో ఎంపిక అవుతున్నట్లు తెలిపారు. డిఫెన్స్ అకాడమీలో ఒక సంవత్సరం జాబ్ కోర్స్ ఎంచుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ గ్యారంటీ ఉంటుందన్నారు. ఇండియన్ నేవీ కి ఎంపికైన దినేష్ రెడ్డి తన పడిన కష్టానికి ఫలితం సాధించారని అతని కష్టానికి తల్లిదండ్రులు ఎంతో సహకారాన్ని అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా దినేష్ రెడ్డిని ప్రత్యేకంగా ఆయన అభినందించారు.




## సరిపడ యూరియా సరఫరా చేయాలి

నడిగూడెం, సెప్టెంబర్7,ప్రభాతవార్త:



రైతుల అవసరాల మేరకు సరిపడా యూరియా సరఫరా చేయాలని సిపిఎం సూర్యాపేట జిల్లా నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం మండలంలోని తెల్లబల్లి సహకారసంఘం ముందు రైతులతో కలిసి వారు మాట్లాడారు.యూరియా సరఫరాలో ప్రభుత్వము విఫలమైందన్నారు.సహకార సంఘాల వద్ద రైతులు పెద్ద సంఖ్యలో క్యూలో నిలబడ్డప్పటికీ ఫలితం లేకుండా పోతుందన్నారు.ఒక బస్తాతో సరిపెట్టుకొని ఇంటిముఖం పడుతున్నారన్నారు.సకాలంలో యూరియా అందించకపోతే నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వీరబోయిన సైదులు, కీలు గాని సత్యం,వెంకన్న, శ్రీను,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సైదేశ్వరరావు తీరుతో తెదేపాకు తీరని నష్టం

కోదాడ,సెప్టెంబర్7,ప్రభాతవార్త:



అనధికారికంగా సమావేశాలు నిర్వహిస్తున్న ముత్తినేని సైదేశ్వరరావు తీరుతో తెలుగుదేశం పార్టీకి తీరని నష్టం జరుగుతుందని ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఒరుగంటి ప్రభాకర్ అన్నారు.ఆదివారం స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో సైదేశ్వరరావు తీరును తీవ్రంగా ఖండించారు.రెండుసంవత్సరాల క్రితమే రాష్ట్ర,జిల్లా, మండల స్థాయి కమిటీలు అన్ని రద్దు చేయబడ్డాయని, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి మండల,జిల్లా,రాష్ట్ర కమిటీలు లేకపోయినా పార్టీ నియమావాళికి విరుద్ధంగా కార్యకర్తలను తప్పుదోవపట్టించి గందరగోళం సృష్టించడంతో పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని హెచ్చరించారు.అనధికారిక సమావేశాలపై కేంద్ర,రాష్ట్ర నాయకత్వానికి ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేసిన ప్రతిచోట ఎక్కువ స్థానాలు గెలుచుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వేమూరి సత్యనారాయణ, జనపనేని కృష్ణ,వేమూరి సురేష్,గోపి, పిడతల శ్రీను, బండ్ల యాదయ్య, నెల్లూరి రవి, శ్రీనివాస్ గౌడ్ సైదా,వనపర్తి నాగేశ్వరరావు,వాత్సవ, లక్ష్మయ్య, వీరస్వామి, నాగరాజు,వీరబాబు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ పై దాడి అమానుషం

కోదాడ ,సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:

పట్టణ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఒరుగంటి నరేష్ గౌడ్ పై కొందరు దుండగులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడాన్ని కోదాడ డివిజన్ గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మండవ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి కొండా శ్రీనివాసరావు లు తీవ్రంగా ఖండించారు. ఆదివారం స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నరేష్ ని పరామర్శించి దాడి ఏ విధంగా జరిగిందో అడిగి తెలుసుకున్నారు.ఇట్టి చర్య హేయమైనదని, బాధితునకు వెంటనే న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# ఆ ఇద్దరు నయ వంచకులే

**మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**దయాకర్‌రావు**

**రైతుల పక్షాన సాగునీటి కోసం**

**పాదయాత్ర**

**వెంకటాపురం నుండి నష్కల్**

**వరకు సాగిన పాదయాత్ర**



ఐనవోలు,ప్రభాతవార్త

సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇద్దరు నమ్మిం చి మోసం చేసే నయ వంచకు లేనని మాజీ మంత్రి ఎర్రబెల్లి ద యాకర్ రావు ఘాటుగా విమ ర్శించారు.స్టేషన్ ఘన్ పూర్ ని యోజకవర్గ పరిధి ఐనవోలు మండలం వెంకటాపురం గ్రా మం నుండి నష్క ల్ వరకు రై తుల పక్షాన సాగునీటి కోసం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రా జయ్య చేపట్టిన పాదయాత్ర ను మాజీ మంత్రి ఎర్రబెల్లి ద యాకర్ రావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భం గా మాజీ మంత్రి ఎర్రబెల్లి మా ట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి,ఎ మ్మెల్యే కడియం శ్రీహరి ఇద్దరు తనతో తిరిగిన వారేనని వారి బుద్ధి ఎట్లాంటిదో తెలుసని,తు పాకి రామన్న,పిట్టల దొర మా టలు చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు.ఎన్నికల్లో అధికా రం కోసం హామీలు ఇచ్చి అమ లు చేయకుండా మాయ మాట లు చెబుతూ కాలయాపన చే స్తున్నారని మండిపడ్డారు.దేవా దుల కాలువల్లో సాగునీరు లేక యూరియా కోసం రైతులు అరి గోసలు పడుతున్నారన్నారు.అవినీతి ఆక్రమణలో ప్రజల సొమ్ము దోసుకుంటూ వారి స మస్యలను పరిష్కరించకుండా గాలికి వదిలేస్తున్నారని ధ్వజ మెత్తారు.దేవాదుల ప్రాజెక్టులు ఉప్పుగల్లు,చెన్నూరు,పాలకుర్తి రిజర్వాయర్ల పై రీ ఎస్టిమేషన్ల పేరిట 1000 కోట్లకు అదనంగా పెంచి ఎక్కడి పనులు అక్కడే దివాలా తీసినట్లు ఉంచారన్నా రు.పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదన్నారు. ప్రభుత్వం ఇకనైనా మొద్దు నిద్ర మేల్కొని తక్షణమే ఆ పనులను పూర్తి చేసి రైతుల కు సాగునీరు అందించాలన్నా రు.బీఆర్ఎస్ హయంలో 104 కోట్లతో 3ఎత్తిపోతల ప్రాజెక్టులు మంజూరు కాగా పెండింగ్ లో ఉన్నాయన్నారు.పెండింగ్ బిల్లు లు,రీ డిజన్ ఎస్టిమేషన్ పేరిట కాంగ్రెస్ వాళ్ల కమిషన్లకు కక్కు ర్తి పడి పనులు ముందుకు పో నివ్వడం లేదని విమర్శించా రు.రాష్ట్రంలో కరెంటు కోతలు, సాగునీరు తిప్పలు ,యూరియా కొరత వరి కొనుగోళ్ల, అరకొర రుణ మాఫీతో రైతులు ఇబ్బం ది పడుతున్నారన్నారు.రాబో యే ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన బు ద్ధి చెప్పేందుకు ప్రజలు సి ద్ధం గా ఉన్నారన్నారు. రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏనుగుల రా కే ష్ రెడ్డి, మండల పార్టీ అధ్య క్షులు తంపుల మోహన్, వివిధ మండలాల నాయకులు,గ్రా మాల సీనియర్ నాయకులు , తాజా,మాజీ కార్పొరేటర్లు, కా ర్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

# వీరభద్రుని ఆలయ మూసివేత

భీమదేవరపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర ఆలయం ను మూసివేశారు. ఆదివారం రోజున చంద్రగ్రహణ సంభవిస్తున్న అందున ఆలయం బంధనం చేయడం జరిగిందని ఈనెల 8న సంప్రోక్షణ జరిపిన తదనంతరం యధావిధిగా అభిషేకములు అర్చనలు స్వామివారి అర్జిత సేవలు నిర్వహించబడునని ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. ఆలయ బంధన కార్యక్రమంలో ప్రధాన అర్చకులు రాజయ్య ఉప ప్రధానార్చకులు రాంబాబు అర్చకులు వీరభద్రయ్య వినయ్ శర్మ శరత్ చంద్ర రవి శర్మ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చౌక ధరల దుకాణంలో తక్షణమే నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలి

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్**

ప్రభాతవార్త ఎల్కతుర్తి



మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి రేషన్ చౌక ధరల దుకాణంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ రేషన్ డీలర్ల తో మాట్లాడినట్లు మీడియాతో వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోది ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకం ఎంతో మేలు చేస్తుందని ఈ రోజు పెద ప్రజలు సంతృప్తి గా తింటు న్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని తెలంగాణ రాష్టానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు వినియోగించుకుంటున్నారని అన్నారు వెంటనే మండలంలోని చౌక ధర దుకాణాల్లో ప్రధానమంత్రి ఫోటోను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమములో బీజేపీ పార్టీ నాయకులు శ్యాం మ్ సింగ్ చల్ల రవీందర్ రెడ్డి ఎల్ల రఘోతం రెడ్డి మద్దె అనిల్ అంబీర్ శ్రీనివాస్ గొర్రె శ్రీకాంత్ మొదలగు వారు పాల్గొన్నారు...

# చిన్నారులే భవిష్యత్ నిర్మాతలు

**చిట్టి చేతులు గొప్ప మార్పులో**

**భాగం అయ్యాయి**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,**

**దాస్యం వినయ్ భాస్కర్**



సెప్టెంబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపెల్లి కి చెందిన చిన్నారులు మట్టి వినాయక విగ్రహాన్ని సొంతంగా తయారు చేసి గణేష్ నవరాత్రుల్లో భాగంగా ప్రతిష్టించారు. విద్యార్థుల్లోని పర్యావరణ పరిరక్షణ స్పూర్తిని మెచ్చిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆ చిన్నారుల మండపాన్ని ఇటీవల నిర్వహించిన గణేష్ నవరాత్రుల్లో భాగంగా సందర్శించారు. కాగా ఆ చిన్నారుల ప్రతిభను గుర్తించిన వినయ్ భాస్కర్ ఆదివారం రోజున తన ఇంటికి పిలిపించి వారిని అభినందించారు. ఆ చిన్నారులతో ముచ్చటించారు. చిన్నారుల్లోని సామాజిక స్పృహ ను మెచ్చుకున్నారు.చిన్నారులకు బహుమతిగా జామెట్రి బాక్స్ లు, బిస్కెట్ ప్యాకెట్, చాకొలెట్స్ అందించారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. విద్యార్థి దశలోనే చిన్నారులకు సామాజిక బాధ్యత విషయాలపై అవగాహనా కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులు అక్షిత, వశిష్ఠ, అనుశ్రీ, విశ్వాన్, ఆదిత్య, శ్రీహర్ష, కీర్తి, రోహిత్, సాయి శరణ్య, మనస్వి, భవ్యశ్రీ, శ్రీనిత్య, సాత్విక్, రుత్విక్, సాయిదీప్, సహస్ర, నాయకులు రఘు, ప్రవీణ్, నవీన్, రంజిత్, అనిల్, పాల్గొన్నారు.

# యూరియా అమ్మకాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి

బయ్యారం,ప్రభాత వార్త,సెప్టెంబర్ 7



బయ్యారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు,తాహసిల్దార్ నాగరాజు మండల వ్యాప్తంగా కొనసాగుతున్న యూరియా అమ్మకాలను ఆదివారం పరిశీలించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండల వ్యాప్తంగా ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రెవిన్యూ యంత్రాంగం వ్యవసాయ, పోలీస్ సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పక్కా ప్రణాళికతో యూరియా సరఫరా చేయడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ సహాకార,ఆగ్రోస్ ప్రైవేట్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా అమ్మకాలను క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగంగా పారదర్శకంగా అమ్మకాలను కొనసాగించుటకు ప్రత్యేక అధికారులను నియమించి అన్ని విభాగాల సిబ్బందితో ముందుకు సాగుతున్నామని మండల వ్యవసాయ శాఖ అధికారిని రాంజీ ఆదివారం అన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని జిల్లా యంత్రాంగం ప్రతి ఒక్కరికి ఏరియా అందించడం కోసం ప్రత్యేక ప్రణాళిక,కార్యచరణ ద్వారా ముందుకు సాగుతున్నామన్నారు, అందులో భాగంగానే ఆదివారం ఉదయమే ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు,వ్యవసాయ శాఖ అధికారులు,ఎంపీడీవోలు అన్ని విభాగాల సిబ్బంది వారికి కేటాయించిన కేంద్రాల వద్ద విధులలో ఉండి అమ్మకాలను సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రస్తుతం కేంద్రాలలో ఉన్న స్టాక్ వివరాలు ప్రతి ఒక రైతుకు సమాచారం అందిస్తూ ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి,రెవిన్యూ సిబ్బంది,ఏఈఓ, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ తో వ్యక్తి మృతి

భీమదేవరపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



కొత్తపల్లి గ్రామంలో బ్రేన్ స్ట్రోక్ తో వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ తో ఆదివారం ఉదయం తెల్లవారుజామున మృతి చెందాడు. గ్రామ ప్రజలందరూ చంద్రశేఖర్ మృతిని శోకసముద్రంలో ఉన్నారు. మృతుడి పట్ల మండల టిఆర్ఎస్ అధ్యక్షులు మండల సురేందర్, మండల రెడ్డి సంఘం సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి మిత్రబృందమైన కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, కొంగల రామచంద్ర రెడ్డి గుండేటి శ్రీధర్ గుడికందుల భాస్కర్ గుడికందుల వెంకట్ గుడికందుల శ్రీనివాస్ శ్రీహరి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి పరామర్శించారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించాలి

...బండ శ్రీశైలం

**గట్టుప్పల్,7అక్టోబర్,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.ఆదివారం గట్టుప్పల మండల పరిధిలోని తేరటుపల్లి గ్రామంలో సిపిఎం గ్రామశాఖ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 11సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారానికి వెనుకబడుతూ విధ్వంస పాలన కొనసాగిస్తుందని విమర్శించారు.తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి 18నెలలు గడిచినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుంఠ కాలయాపన చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రత్యేకంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగడంలేదని,దీంతో గ్రామసమస్యలు పరిష్కారం కావడంలేదని,వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి,ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కారం కావాలని ఆయన డిమాండ్ చేశారు.గత ఏడాదికాలంగా ఇన్చార్జ్ అధికారులపాలనలో జవాబుదారితనం లేకపోవడంతో గ్రామీణ అభివృద్ధి నిలిచిపోయిందని,గతంలో మారుమూల గ్రామాలకు పల్లెవెలుగు బస్సులు వెళ్లేవని, ప్రస్తుతం ఆ సేవలు నిలిపివేయడంవల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.గ్రామాలలో ఉన్న సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి వాటిపై పోరాటాలు నిర్వహించాలని,సమస్యలు పరిష్కారం అయ్యేవరకు



ప్రజా పోరాటాలను కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ నెల 12న కామ్రేడ్ ఏచూరి సీతారాం ప్రథమ వర్ధంతి సభలు మండల,గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని మేథావులు,పార్టీ కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పగిళ్ల శ్రీనివాస్,అచ్చిన శ్రీనిఆస్,వల్లూరి శ్రీశైలం, మల్గే శివ,బండారి కృష్ణయ్య,పబ్బు మారయ్య,కట్ట కృష్ణయ్య, సత్తయ్య,విజిలి రాములు,అచ్చిన బీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని కప్పిపుచ్చుకోవడం కోసమేనా...ఉపాధ్యాయ సంఘం..?

...చల్లం పాండురంగారావు



**మర్రిగూడ,7సెప్టెంబర్,ప్రభాతవార్త:** అవినీతిని కప్పిపుచ్చుకోవడంకోసమేనా అధికారపార్టీకి చెందిన ఉపాధ్యాయసంఘం పనితీరని పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చల్లం పాండురంగారావు ప్రశ్నించారు.శనివారం ఆయన మర్రిగూడ మండల విలేకరులతో మాట్లాడుతూ ఎంత అవినీతిచేసినా అధికారపార్టీ సంఘం పిఆర్‌టియు అండదండ దండిగా ఉంటుందని,తనను ఎవరూ ఏమీ చేయలేరని ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డిని హైద్రాబాద్‌లో కలిసి,శాలువాకప్పి,బొకేను అందజేసి కృతజ్ఞతలు తెలిపిన అవినీతి స్థానిక మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ శివస్వరూపరాణిని అభినందించడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.ఆమెకు వంతపాడే మర్రిగూడ ఆదర్శపాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు లింగస్వామి,యాచారం మండలం గునుగల్లు పాఠశాలకు సంబందించిన ప్రవీణ్ అనే ఉపాధ్యాయుడు తనతో కలిసి విద్యార్థులకు ఎంత అన్యాయం జరిగినా ప్రిన్సిపాల్ తప్పేమిలేదని అవినీతి ప్రిన్సిపల్‌కి వంతపాడడానికి సిద్ధంగాఉన్న కొందరు ఉపాధ్యాయులు,వీరికి విద్యార్థుల భవిష్యత్తుతో పనిలేదన్నారు.ఉపాధ్యాయులు,ప్రిన్సిపాల్ పిఆర్‌టియు సంఘానికి చెందినవారైతే ఎంతటి తప్పునైనా కప్పిపుచ్చుకోవచ్చునన్న అంతరార్థం ప్రత్యక్షంగా తెలియజేస్తున్నారని పాండురంగారావు వెల్లడించారు.విద్యార్థులపట్ల అవినీతికి పాల్పడినవారు ఎంతటివారైనా సరే చర్య తీసుకునేవిదంగా సంబంధిత జిల్లా అధికారులు అధికారపార్టీకి చెందిన నాయకులు సహకరించాలని ఆయన కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యావ్యస్థను అభివృద్ధి పరచాలన్న ఆకాంక్షను బేఖాతరు చేస్తున్నారని పిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చల్లం పాండురంగారావు అన్నారు.

# త్రిబుల్ ఆర్ వల్ల నష్టపోయే రైతాంగానికి పరిహారం చెల్లించాలి

...బండ శ్రీశైలం

**గట్టుప్పల్,7సెప్టెంబర్,ప్రభాతవార్త:** త్రిబుల్‌ఆర్ రోడ్డు ప్రాజెక్టు కారణంగా భూములు కోల్పోయే రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిని అమలు చేయాలని,2013 చట్టం సమర్థవంతంగా అమలు చేసి నష్టపోయే రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని రైతుసంఘం రాష్ట్ర నాయకుడు బండ శ్రీశైలం అన్నారు.ఆదివారం మండల పరిధిలోని తెరటుపల్లి గ్రామంలో న్యాయ హక్కులకోసం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్రిబుల్‌ఆర్ రోడ్డు విస్తరణపై మూడు అలైన్‌మెంట్లను పరిశీలించిందని,అయితే 3వ అలైన్మెంటు అమలు చేయడంలో రైతులు భారీగా భూములు కోల్పోతున్నారని,తక్షణమే ఆ రోడ్డు పనులను నిలిపివేసి రైతులకు నష్టపరిహారం చెల్లించినతరువాత మాత్రమే మిగిలిన పనులను చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు.ముఖ్యంగా భూములు కోల్పోయే



రైతులకు ఇచ్చే నష్ట పరిహారాన్ని ఓపెన్ వ్యాల్యూవేషన్ ఆధారంగా నాలుగు రెట్లు పెంచి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.లేకపోతే రోడ్డు విస్తరణ పనులు అడ్డుకుంటామని శ్రీశైలం హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు పగిళ్ల శ్రీనివాస్,అచ్చిన శ్రీనివాస్,వల్లూరి శ్రీశైలం, మల్గే శివ,బండారి కృష్ణయ్య,పబ్బు మారయ్య,కట్ట కృష్ణయ్య, సత్తయ్య, విజిలి రాములు,అచ్చిన బీరయ్య,,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారి ఏకపక్ష నిర్ణయాల పై అసంతృప్తి

## ఐక్య ఉపాధ్యాయ సంఘాల ఖండన

**వెంకటాపురం,ప్రభాతవార్త** వెంకటాపురం మండల విద్యాశాఖ అధికారి పని తీరు బాగాలేదని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త వేశం ఏర్పాటు చేసి ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యా శాఖా అధికారి తీరు ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారిందని వారు తెలిపారు. మండల పరిధిలోని ఉపాధ్యాయ సమస్యల పైన కోర్డినేషన్ మీటింగ్ పెట్టడం లేదన్నారు. తన ఇష్టానుసరంగా వ్యవహరిస్తూ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడి నిర్ణయం లేకుండా ఏక పక్ష నిర్ణయాలు తీసుకొంటున్నట్టు పత్రికా ప్రకటన లో పేర్కొన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడి ప్రమేయం లేకుండా ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు డెప్యూటేషన్ చేస్తున్నట్టు ఉపాధ్యా యులు తెలిపారు. ఇదేమిటని అడిగితె నా నిర్ణయాలకు అందరు కట్టుబడి ఉండాలని అంటున్నాడని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకుల తో అమర్యాదగా వ్యవహరిస్తున్నట్టు వివరించారు. ఇటీవలే జరిగిన మండల, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక లో విద్యాశాఖ అవకతవకలు జరిగాయాని, తమకు కావాల్సిన వారి పేర్లను జిల్లా అధికారులకు పంపినట్టు వారు ఆరోపించారు. ఉత్తమ ఉపాధ్యాయ ఎంపిక కు ముందు ఉపాధ్యాయ సంఘాల తో ఎదుకు చర్చించలేదని నిలదీశారు. పాఠశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కనీసం మంచి నీటి సౌకర్యం లేకుండా పోయయని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవాలని రాష్ట్రం ప్రభుత్వం ఇచ్చిన ఐదు వేల రుపాయలు ఏమాయ్యని ప్రశ్నించారు. పాఠశాల స్థాయిలో ఇబ్బందులు ఎదురైనప్పుడు ఉపాధ్యాయులే ఆ సమస్యలను ఎదుర్కోవాలని మండల విద్యా శాఖా అధికారి అంటున్నటు ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. ఇదే విషయాన్నీ జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ కు వివరించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశం లో ఏ టి ఎఫ్, ఏ టి ఏ, పి ఆర్ టి యు, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ నేతలు కోరం సంతోష్, బొగ్గుల లక్ష్మయ్య, పశువుల సూర్యనారాయణ, భుజింగరావు, నాగరాజు, పూనేం రమణయ్య ఉన్నారు..




# మద్ల పాపిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రముఖుల పరామర్శ

*కొండమల్లేపల్లి,7అక్టోబర్,ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి సీనియర్ జర్నలిస్ట్ మద్ల శ్రీనివాస్‌రెడ్డి తండ్రి మద్ల పాపిరెడ్డి ఇటీవలకాలంలో అనారోగ్యంతో మరణించారు.చిన్న మహమ్మదాపురం గ్రామంలోని వారి స్వగృహంలో ఆదివారం స్వర్గీయపాపిరెడ్డి దశదినకర్మ కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో రైబాసా మాజీ మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి,మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు ప్రముఖులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, స్వర్గీయ మద్ల పాపిరెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.వారి వెంట మాజీ సర్పంచులు అబ్బనబోయిన శ్రీనివాస్‌యాదవ్,గుండెబోయిన లింగం యాదవ్, మద్ల వెంకట్‌రెడ్డి పద్మ,మద్ల శ్రీనివాస్‌రెడ్డి రజిత,తేలుకుంట్ల వెంకట్‌రెడ్డి, నల్లబోలు శ్రీనివాస్‌రెడ్డి,వెల్దండ నర్సిరెడ్డి,పెద్దిరెడ్డి అచ్చిరెడ్డి, గట్టుపల్లి శేఖర్‌రెడ్డి,నంద్యాల వెంకటేశ్వర్లు, బైరెడ్డి విజయ్,ఖాజా మొహినుద్దీన్, సిలువేరు శ్రీధర్, నీలా ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పిజిటి పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం

**మర్రిగూడ, 7అక్టోబర్,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శపాఠశాల,జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పిజిటి ఇంగ్లీష్ పోస్టుకోసం హెచ్‌బిటిగా నియామకానికి మండలానికి చెందిన నిరుద్యోగ యువత ధరఖాస్తు చేసుకోవాలని టిజిఎంఎస్ మర్రిగూడ ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంఎ ఇంగ్లీష్,బిఈడి అర్హతలుగలవారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈ నెల 10న నేరుగా పాఠశాలలో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వేతనం 18,200 ఉంటుందని,అర్హులైనవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# రామప్ప అద్భుతమైన ఆలయం

## మామునూరు సబ్ డివిజన్ ఏసీపీ వెంకటేష్

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని ఆదివారం మామునూరు సబ్ డివిజన్ ఏసీపీ వెంకటేష్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి శ్రీరామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వారికి ఆలయ చరిత్ర, కట్టడం, శిల్పకళా నైపుణ్యం గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయం అద్భుతంగా ఉందని, రామప్పకు ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు రావడం అదృష్టమని కొనియాడారు. వారి వెంట పోలీసు సిబ్బందీలు ఉన్నారు.రామప్పను సందర్శించిన అమెరికన్‌ప్రపంచ ప్రసిద్ధి గాంచిన రామప్ప దేవాలయాన్ని ఆదివారం అమెరికా దేశానికి చెందిన అంద్రూ చర్సవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టత, చరిత్ర, కట్టడం, శిల్పకళా నైపుణ్యం గురించి టూరిజం గైడ్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామప్ప ఆలయాన్ని సందర్శించడం అదృష్టమని, ఆలయ శిల్పకళా అద్భుతంగా ఉందని, ఆలయంలో ఆహ్లాదకరంగా ఉందని వారు కోనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేసి ప్రకృతి అందాలను తిలకించారు. అతని వెంట సదా షేక్, భాను ప్రకాష్, స్టేట్ గైడ్ కుమార్ లు ఉన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు ఘన సన్మానం

**నార్కెట్పల్లి ప్రభాత వార్త సెప్టెంబర్ 7**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపికై అవార్డు అనుకున్న నార్కెట్ పల్లి మండలం తొండల్ వాయి గ్రామం ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తున్న



రాంపల్లి రేణుక,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు శనివారం ప్రధానోపాధ్యాయులు, మాజీ సర్పంచ్ సుధాకర్ ల ఆధ్వర్యంలో ఆమెకు శాలువాలతో ఘనంగా సన్మానం నిర్వహించి అభినందనలు తెలిపారు. ప్రాథమిక పాఠశాలో సన్మానం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఉపాధ్యాయులు మరియు పలువురు గ్రామ ప్రముఖులు జిల్లా ఉత్తమ అవార్డు రావడం పట్ల అభినందనలు తెలియజేసారు.. ఈ కార్యక్రమం లో మాజీ చైర్మన్ బెల్లి ఎర్ర గోపాల్, యువ నాయకులు చింత విక్రమ్, రాము ఉపాధ్యాయులు సత్తి రెడ్డి, అయేషా, విజయలక్ష్మి ్మ, కృష్ణ, సైదులు రమాదేవి,రుక్సానా బేగం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 7**

పలు కారణాలతో కుటుంబ సభ్యులను కోల్పోయిన పలువురిని నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదివారం పరామర్శించి మనోధైర్యాన్ని కలిగించారు.నార్కెట్పల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు లింగాల రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థికసహాయం అందజేశారు. మండలంలోని షాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సిద్ధగోని స్వామి సోదరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగ వారి కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్వ, నాయకులు సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు,వడ్డే గోని నరసింహ, జాల సైదులు మంజుల, వడ్డె భూపాల్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్ కే సమ్మద్, వయాగ్రామాలు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయాల మూసివేత

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 7**

సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో మండలంలోని వివిధ ఆలయాలను మూసివేశారు. ప్రముఖ శైవ క్షేత్రమైన చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయం, మండల కేంద్రంలోని పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయం, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం, వారిజాల వేణుగోపాల స్వామి ఆలయం, అదేవిధంగా గ్రామాల్లోని వివిధ ఆలయాలను కూడా చంద్ర గ్రహణంను పురస్కరించుకొని మూసివేస్తున్నట్టు ఆయా ఆలయాల నిర్వాహకులు తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం మహా నివేదన అనంతరం ఆలయాలను మూసివేశారు. తిరిగి సోమవారం సంప్రోక్షణ పూజల అనంతరం ఆలయాలు తెరుచుకుంటాయని అర్చకులు తెలిపారు. చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మధ్యాహ్నం నుండి భక్తులకు దర్శనం కల్పిస్తారని ఆలయ అధికారులు తెలిపారు.

## లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీడ్ క్యాంపెనింగ్ విత్ స్టూడెంట్స్



**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 7** నకిరేకల్ లక్ష విత్తనాలు సేకరించి ఖాళీప్రదేశాలో చల్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామని లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతి మనల్ని పరిరక్షిస్తుందని, పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విత్తన సేకరణ చేస్తున్నామని ఇప్పటివరకు పదివేల విత్తనాలు, సేకరించి చల్లామని ,మరో 5 వేల అల్ల నేరేడువిత్తనాలు సేకరించామని తెలియజేశారు. నల్లగొండ జిల్లాలో విద్యార్థులు,తల్లిదండ్రులు సేకరించి మాకు అందించి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని పేర్కొన్నారు. విత్తనాలు ఉంటే మా ప్రకృతి ప్రయాణం చరవాణి నంబర్ 8885771431 లో సంప్రదిస్తే మేము స్వయంగా వచ్చి తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, గుండు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహారెడ్డి మృతదేహానికి గుత్తా ఘన నివాళి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త :**





చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన గుత్తా నర్సింహారెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి వేర్వేరుగా ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి నర్సింహారెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి వెంట చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ్డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు బొడ్డు శ్రీను, కురుపటి లింగయ్య, కంచర్ల యాదగిరి రెడ్డి, మేడబోయిన శ్రీను, బోయ లక్ష్మయ్య, మందుగుల కుమార్ ఉన్నారు.




## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 7**



కేతేపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల వెంకట్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పేద ప్రజలకు ఉపయోగపడే నిత్యవసర వస్తువులు, ఆహార పదార్థాలు, మొదలైన వాటి మీద జిఎస్టిని తగ్గించడం ద్వారా పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఉండే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతా రామన్, నిర్ణయం తీసుకొని దేశ ప్రజలకు దీపావళి కానుకను అంద జేశారు అని మండల అధ్యక్షులు వెంకట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు అయిత గోని అనిత, సీనియర్ నాయకులు తాడోజి నరసింహ చారి, మండల ప్రధాన కార్యదర్శి కూరెల్లి వెంక టేశ్వర్లు, మండల ఉపాధ్యక్షురాలు సమ్మెట విజయలక్ష్మి ్మ, మండల ఉపాధ్య క్షులు లు వీరబోయిన పాల నాగయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఇరగదిండ్ల పద్మ,మండల కార్యవర్గ సభ్యులు లింగాల సత్తయ్య,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గంగమ్మ వడికి గణనాథుడు

### ఘనంగా శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు





**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 7** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాలలో ఉత్సవ కమిటీల సభ్యుల ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగినవి. ఉత్సవాల ముగింపులో భాగంగా ఆయా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణ నాథుని గంగమ్మ ఒడికి చేరుస్తు న్నారు. ఇన్నాళ్లు తమ మధ్య పూజలు అందుకుని బాధలు తీర్చిన గణనాథుని సాగ నంపడం ఇష్టం లేకున్నా శోభాయాత్ర నిర్వహించి స్వామివారిని గంగమ్మ ఒడికి చేరుస్తున్నారు. మండలంలోనిచెరువుగట్టు గ్రామంలో ఎస్సీ పెద్ద కమిటీ హాల్ దగ్గర సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడు నవరాత్రులు నడింపెల్లి శ్రీను స్వామి చేత పూజలు అందుకొని గంగమ్మ తల్లి ఒడికి చేరుతున్న సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనం శోభాయాత్రను ప్రారంభించారు. పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి చెరువుగట్టు యువజన కాంగ్రెస్ నాయకులు మిట్ట వెంకట్ రెడ్డి,కూకుట్ల శ్రీకాంత్,ఖమ్మంపాటి గోపాల్,ఖమ్మంపాటి శంకర్,సత్తి,గౌరీదేవి లక్ష్మయ్య,కట్ట శివాజీ,దండ లింగారెడ్డి,మద్దెల రమేష్ మరియు కమిటీ సభ్యులు..

## ప్లాస్టిక్ వాడకాలి తగ్గించాలి ప్రకృతిని రక్షించాలి

**నార్కెట్పల్లి ప్రభాకర్ సెప్టెంబర్ 7** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 4 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆదివారం సైన్స్ కళాశాల ఆవరణంలో ఉన్నటువంటి ప్లాస్టిక్ని పూర్తిగా సేకరించి పరిసరాలను పరిశుభ్రపరిచారు. ప్లాస్టిక్ వాడకాలి నిషేధించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ కె.ప్రేమ్ సాగర్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జి.సుధాకర్, బి.వీరస్వామి మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.



## చింతోజు సాహిత్య సేవ ప్రశంసనీయం

**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:**

ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం పొందిన డాక్టర్ చింతోజు మల్లికార్జున్ సాహిత్య సేవ ప్రశంసనీయమైనదని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత ప్రముఖ కథా రచయిత మేరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రంలో జరిగిన చింతోజు మల్లికార్జున్ అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిలివేరు సాహితీ కళా పీఠం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాదగిరి రెడ్డి మాట్లాడుతూ సాహిత్యంలో చిత్తశుద్ధితో కృషి చేస్తున్న సాహితీవేత్తలను ప్రభుత్వం గుర్తించి గౌరవించడం హర్షనీయమన్నారు. రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ మల్లికార్జున శతకం మనసా శతకం వంటి గొప్ప గ్రంథాలను తెలుగు సాహిత్యానికి అందించిన మల్లికార్జున్ అభినందనీయుడు అన్నారు. ఆర్తికవి బైరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో



నల్లగొండ కవికి జరిగిన సన్మానం నల్లగొండ కవులు అందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో సిలివేరు లింగమూర్తి, సృజన సాహితీ అధ్యక్ష కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్ డాక్టర్ సాగర్ల సత్తయ్య, ఉనికి సామాజిక వేదిక అధ్యక్షుడు బండారు శంకర్, విశ్వం ఫౌండేషన్ అధ్యక్షులు దాసోజు శ్రీనివాస్, డాక్టర్ నరసింహ చారి, నిమ్మల భీమార్జున్ రెడ్డి, ఎం నరసింహ ఎర్ర దేవదానం, కోమటి మధుసూదన్, వల్లాల అచ్చయ్య, పరంధాం, నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## యరకల దుర్గమ్మ మృతికి ఎమ్మెల్యే వీరేశం సంతాపం

*కట్టంగూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త,*



కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ దివంగత ఎరుకల జానయ్య గౌడ్ సతీమణి యర్కల దుర్గమ్మ అనారోగ్యంతో మరణించగా ఆమె మృతదేహానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుమారులు రవికుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ లను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ జెడ్పిటిసి సుంకర బోయిన నరసింహ, మాజీ ఎంపీపీలు జెల్లా ముత్తిలింగయ్య, రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, నల్లగొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,బిజెపి రాష్ట్ర నాయకులు మాదగోని శ్రీనివాస్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు గాదగోని కొండయ్య, గట్టిగొర్ల సత్తయ్య, ముక్కాముల శేఖర్, బొడ్డుపెల్లి సైదులు, రెడ్డిపల్లి వీరస్వామి, కానుగు లింగయ్య, యర్కల సత్తయ్య, మేడి ఇద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెరిక కుల విద్యార్థి వసతి గృహం కార్యవర్గ సమావేశం

**వసతి గృహం నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి**

**ఫౌండర్స్ వలిశెట్టి బిక్షపతి, కీతకోటయ్య పిలుపు**



**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:** నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని స్నేహపురి కాలనీ బి టి ఎస్ నందుగల పెరిక విద్యార్థి వసతి గృహంలో ఆదివారం హాస్టల్ అధ్యక్షులు వలిశెట్టి హరి నారాయణ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా




హాస్టల్ ఫౌండర్స్ వలిశెట్టి బిక్షపతి, కీత కోటయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా హాస్టల్ ప్రధాన కార్యదర్శి సముద్రాల నారాయణ మాట్లాడుతూ.. హాస్టల్ ఆదాయ వ్యయాలులపై హాస్టల్ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించడం జరిగిందని అన్నారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణ అసంపూర్తిగా ఉన్న హాస్టల్ నిర్మాణ పనులు ఆదాయ వనరుల సమీకరణ తదితర అంశాల్లో కార్యవర్గం భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు గ్రహీతలు కొనకంచి వీరరాఘవులు, వదిలిపెట్టి సత్యం లను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కారె రాములు, ఉపాధ్యక్షులు మెడిశెట్టి యాదయ్య, కోశాధికారి దొంగరి పాపయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరి సుంకరి సైదులు, వలిశెట్టి అశోక్, కందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఉత్తవేనా..?

**ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులపై వివాదం...**

**పలువురి ఉత్తమ అర్హతలు ప్రశ్నార్ధకం...?**



**చింతపల్లి,7సెప్టెంబర్,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రక్రియ ప్రహసనంగా మారిందని ఉపాధ్యాయ సంఘాల నాయకుల ప్రభావంతో అనర్హులకు అవార్డులు ఇస్తున్నారని పలువురు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. నిజమైన అర్హులకు అవకాశాలు లేకుండా పోతున్నాయని, ఇది విద్యావ్యవస్థపై ప్రభావం చూపుతుందని అంటున్నారు. చింతపల్లి మండలం నుండి జిల్లా ఉత్తమఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన ఇటీవల జరిగిన అవార్డుల కార్య క్రమంలో ఇద్దరు ఉపాధ్యాయులపై ప్రధానంగా విమర్శలు వస్తున్నాయి.వీరిలో ఒకరు హోమంతల పల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ (సెకండరీగ్రేడ్ టీచర్)గా పనిచేస్తున్నారు.గతంలో గడియ గౌరారం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నప్పుడు,పాఠశాల నిధులు,విధులలో నర్లక్ష్యం వహించారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. అప్పటి పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ డిఈవో, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో మండల విద్యాధికారి పనిష్మెంట్ ట్రాన్స్ ఫర్ ఆర్డర్ ఇచ్చారు. రెండేళ్లక్రితం ఆ ఉపాధ్యాయురాలు ఎలాంటి అధికారిక డిప్యూటేషన్ ఆర్డర్ లేకుండా వీటినగర్ హైస్కూల్‌కు వెళ్లి పని చేశారని,ఇందుకు ఉపాధ్యాయ సంఘాల సహాయం ఉందని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఫిర్యాదులు వచ్చాయి. పలు వారా _పత్రికల్లో వార్తలు ప్రచురితం అయ్యాయి.అప్పటి సర్పంచ్, విద్యాకమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.చివరికి కాంప్లెక్స్ హెడ్మాస్టర్,మండల విద్యాధికారి సహాయంతో గడియగౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు డిప్యుటేషన్‌పై పంపారు.గత సంవత్సరం ట్రాన్స్ ఫర్‌లలో హోమంతలపల్లి పాఠశాలకు వచ్చారు. ఇప్పుడు జిల్లా ఉత్తమఉపాధ్యాయ అవార్డు అందు కోవడంతో "ఇదేమి ఛోద్యం"? అని ఫిర్యాదులు చేసినవారు అంటున్నారు. మరొక ఉపాధ్యాయుడు నరసింహాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటిగా పని చేస్తున్నారు. 2015లో ఎంపిపిఎస్ రాయిని గూడెం పాఠశాలకు ట్రాన్స్ ఫర్ అయ్యారు. అప్పుడు పాఠశాలలో 30మంది విద్యార్థులు ఉండగా, క్రమంగా సంఖ్యతగ్గి 2019నాటికి జీరో ఎన్‌రోల్‌మెంట్ య్యింది. గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు "ఈ ఉపాధ్యాయుడు మాకు వద్దు " అని మొత్తుకున్నా మార్పురాలేదు. చివరికి 2019లో పాఠశాల మూసివేశారు.ఇద్దరు టీచర్లు డిప్యూటేషన్‌పై ఇతర పాఠశాలలకు వెళ్లారు.దీంతో రెండు పోస్టులు పోయాయని, 30మంది విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లకు వెళుతున్నారని గ్రామ స్తులు వాపోతున్నారు. 2024 ట్రాన్స్ ఫర్‌లలో నరసింహా పూర్ పాఠశాలకు వచ్చారు. అయితే సక్రమంగా విధులకు హాజరు కాకపోవడంతో పలు వార్తా పత్రికల్లో వార్తలు వచ్చాయి.ఇప్పుడు ఈ పాఠశాల కూడా మూసివేసే పరిస్థితి వచ్చిందని ఆరోపణలు ఉన్నాయి.' 'మూసివేసిన పాఠశాలల ఉపాధ్యాయునికి ఉత్తమ అవార్డు " అని మండలంలో ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు ,విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నారు. గత పది సంవత్సరాలుగా పాఠాలు చెప్పకుండాఉన్న ఆయన ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాల్లో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారని కూడా విమర్శలు వస్తున్నాయి. అధికారులపై ఒత్తిడితెచ్చి సిఫారసులు పొందుతున్నారని, జిల్లాస్థాయిలో పైరవీలు చేస్తున్నారని తెలుస్తోంది. దీంతో అర్హత,వృత్తి నిబద్ధతకలిగిన ఉపాధ్యాయులు అవార్డులకు అప్లై చేయడం మానేస్తున్నారు. ఇలాంటివారితో వేదిక పంచుకోవడం ఇష్టంలేదు అని వారు దూరంగా ఉంటున్నారు.

**విద్యావేత్తల సూచనలు :** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అప్లికేషన్ పద్ధతికాకుండా నామినేషన్ పద్ధతిలో ఇవ్వాలని,పారదర్శకంగా ఉండాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు. అప్పుడే ఈ అవార్డులకు గౌరవం లభిస్తుందని వారి అభిప్రాయం. ఈ వివాదం విద్యావ్యవస్థలో సంస్కరణల అవసరాన్ని సూచిస్తుంది.

## ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**...యుటిఎఫ్ నాయకుల డిమాండ్**

**చింతపల్లి,7సెప్టెంబర్,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్య బలోపేతం, పాఠశాలల పటిష్ట నిర్వహణకోసం ఉపాధ్యాయుల హాజరు నమోదుకోసం ఎఫ్ఆర్ఎస్ అనగా ముఖ గుర్తింపు హాజరును ప్రవేశపెట్టింది. దీనిప్రకారం ఉదయం,సాయంత్రం హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది.దీన్ని అదునుగా తీసుకొని కొంతమంది హాజరు నమోదు చేసుకున్నాక, పాఠశాలకు డుమ్మాకొట్టి సొంత పనులు చేసుకుంటూ సన్మానాలు,సత్కారాలకు వెళుతున్నారని,మళ్లీ సాయంత్రం పాఠశాలకువచ్చి హాజరు నమోదు చేసుకుంటున్నారని ఆదివారం టిఎస్‌యుటిఎఫ్ నాయకులు ఒక ప్రకటనలో ఆరోపించారు.ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సిలివేరు నారాయణ,ఆనంద్‌బాబులు మాట్లాడుతూ శనివారం కుర్మపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు,ఒక ప్రధానోపాధ్యాయుడు పని చేస్తున్నారని,ఇదే మండలంలోని కిష్టరాయినిపలనఇల ప్రాథమిక పాఠశాలలోఒక ఉపాధ్యాయురాలికి జిలాస్థాయి అవార్డు వచ్చిందనే నెపంతో ఏకంగా ఆరుగురు ఉపాధ్యయయులు పాఠశాలను,విద్యార్థులను గాలికివదిలేసి కనీసం ఒక్క ఉపాధ్యాయుడైనా పాఠశాలలో ఉండకుండా ఆ ఉపాధ్యాయురాలి సన్మానానికి హాజరయ్యారని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుకోసం పనిచేసే ఉపాధ్యాయులు పాఠశాల పనిగంటలలో పాఠశాలలో మాత్రమే పనిచేయాలికానీ,ఈ విదంగా సన్మానానికి వెళ్లి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని వారు ఆరోపించారు. కనీసం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు,మండల విద్యాధికారివద్దకూడా ఎలాంటి అనుమతి తీసుకోలేదని,పాఠశాల విధులపట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్న కుర్మపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,విద్యాశాఖ అధికారులను పత్రికాముఖంగా కోరారు.



# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

*బీబీనగర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని, తద్వారా ప్రాణదాతలు కావాలని పలువురు నాయకులు, సంఘ సభ్యులు పిలుపునిచ్చారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో చైతన్య కళానిలయం ఆధ్వర్యంలో దివంగత ఆరు ముళ్ళ పాండు, మంద మల్లేష్, షరాబు శ్రీనివాస్ జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజు రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారని, తల సేమియా, గర్భిణీలు, ప్రమాదంలో గాయపడిన వారు రక్తం కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చు అని తెలిపారు. రక్తదాతలకు అభినందనలు తెలిపి సర్టిఫికెట్లను అందజేశారు. రక్తదాన కార్యక్రమంలో పురుషులతోపాటు మహిళలు పాల్గొనడం ఆనందంగా ఉన్నదని ఇదే స్ఫూర్తితో







ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా దాతల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని యువతలో మానవతా విలువలు పెరుగుతాయని అన్నారు. 30 యూనిట్ల రక్తదానం సేకరించినట్లు శ్రీనిధి వాలంటరీ బ్లడ్ సెంటర్ హైదరాబాద్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, మాజీ ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు కడెం పాండురంగం, చైతన్య కళానిలయం వ్యవస్థాపక అధ్యక్షులు ఆరుముల్ల సుదర్శన్, అధ్యక్షులు ఆడెపు ఆంజనేయులు, దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు, మాజీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్, జిల్లా మానవ హక్కుల పరిరక్షణ కమిటీ కార్యదర్శి గాండ్ల రవి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కాడిగళ్ల బాబురావు, బీఆర్ఎస్ నాయకులు కడెం సాయిలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, చీర ఐలయ్య, ములగరం పాండు, కడెం జంగయ్య, చిన్నగళ్ళ అశోక్, భుషపాక మల్లేష్, బత్తుల



శ్రీనివాస్ గౌడ్, బండమీది శ్రీరాములు గౌడ్, భాష బోయిన రమేష్, జల్లి ఆంజనేయులు, దేశం శ్రీకాంత్ గౌడ్, దూసరి మహేష్ గౌడ్, అరిగే శ్రీధర్, చైతన్య కళానిలయం సభ్యులు పంజాల రమేష్ గౌడ్, నీలం లక్ష్మయ్య, వగల్దాసు శ్రీనివాస్, చిన్నగల శంకర్, మొలగరం బాల నరసింహ్మా, ఎరుకల కృష్ణమూర్తి గౌడ్, కడెం సత్యనారాయణ, జగదీశ్వర్, సిద్దుల మధు మోహన్, పల్లె మల్లారెడ్డి, బండమీది జంగయ్య గౌడ్, కే. నీరజ, చిల్కగూడెం మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు ఆటపాటల్లో విద్యార్థులు రాణించాలి

*రామన్నపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవా*

విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలని ప్రభుత్వ ఉపాధ్యా యులు సామాజిక రచయిత పాల్వంచ హరి కిషన్, ప్రజానాట్యమండలి జిల్లా కళాకారులు కందుల హనుమంతు లు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం బాలల కమిటీ ఆధ్వర్యంలో విజ్ఞాన హరివిల్లు ఆటపాటల పోటీలు సామాజిక కార్యకర్త అనుకుంట్ల లెనిన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే ముఖ్యమైన ఆధారం చదువు అని, చదువుతోపాటు క్రీడలు కూడా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీస్తాయని అన్నారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు స్కూల్లో నుంచి ఇంటికి రాగానే సెల్ ఫోన్లలో గేములు ఆడుతూ మానసిక ఒత్తిడి కి లోనవుతున్నారని, విద్యార్థులకు సెల్ ఫోను దూరంగా ఉంచటానికి ప్రయత్నించాలని సూచించారు. అనంతరం క్రీడా పోటీల్లో పాల్గొని విజేతలైన చిన్నారి విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థుల బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి



వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గొరిగిసోములు, గాంధీ నరేందర్ అప్పం సంతోష్ ,విద్యార్థి సంఘం నాయకులు పుట్టల ఉదయ్, మహిళా నాయకురాలు మునుకుంట్ల రాణి, బాలల కమిటీ సభ్యులు మునుకుంట్ల జోష్నిక ,అప్పం తనుశ్రీ, మామిడి కీర్తన ,పల్లె ధీరజ్, ఊట్కూరు విహార్, వర్ణ సమంతా వర్ష ఆరాధ్య, మునుకుంట్ల హిమజ, పెండెం అనన్య, హర్షిని ,రిత్విక, మృదుల ,విశ్వ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి చిహ్నంగా బహుజనులు ఆదర్శం కావాలి

*తిరుమలగిరి సెప్టెంబర్ 7 ప్రమాదంవార్త*

త్యాగానికి చిహ్నంగా బహుజనులు ఆదర్శంగా నిలవాలని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నర్సింగారావు అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని వంగపల్లి నరసయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మన ఆలోచన సాధన సమితి తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ కార్యనిర్వాహణ సదస్సులో ముఖ్యఅతిథిగా నర్సింగారావు పాల్గొన్నారు. తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమాలల్లో అత్యధికంగా బీసీ బిడ్డలే అమరులయ్యారని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు కోసం, ఉద్యోగం ఉపాధి, విద్య, అవకాశాల కోసం బీసీలందరూ చైతన్యం కావాలని కోరారు. ప్రతి గ్రామంలో మన ఆలోచన సాధన సమితి జెండాను ఎగరవేసి బీసీ ఆత్మ గౌరవాన్ని చాటాలని కోరారు. తిరుమలగిరి మండలం బీసీలకు కంచుకోటగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు మల్లికార్జున గౌడ్, శ్రీనివాసులు యాదవ్,అధికార ప్రతినిధి ఆవుల వెంకట్, ప్రచార కార్యదర్శులు బ్రహ్మయ్య, నరహరిచారి, కొత్తగట్టు మల్లయ్య, రాము గౌడ్, చేను శ్రీనివాస్, గాదరబోయిన లింగయ్య యాదవ్, మురళి, కందుకూరి ప్రవీణ్, స్టాలిన్, నారగోని అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.






## కొండమడుగులో అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం



*బీబీనగర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:*

కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి 12వ వారం జా..నమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విదానాన్ని, ఆశయాలను ప్రజల్లోకి తీసుకొనివెల్లడానికి ఈ జ..నమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని, నేటీ యువత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలని అన్నారు. అంబేద్కర్ తన జా..నంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని అన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని సబండ వర్గాల ప్రజలకు మేలు జరిగేవిందంగా రచించారని అన్నారు. నేటి యువత అన్ని రంగాల్లో ముందుడాలని మహనీయుల అడుగు జాడల్లో నడవాలని అన్నారు . ప్రజలందరూ ఈ జా..నమాల కార్యక్రమంలో ప్రతి ఆదివారం పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో కొండమడుగు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగల్ల బాబు, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు మోల్గరం పాండు, చిన్నగల్ల అశోక్ ,దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ బుశపాక మల్లెశ్, దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షులు మంద శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు మొల్గరం బాల్ నర్సింహ్మా,ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగ స్వామి, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు చిన్నగల్ల శంకర్, మంద ఉప్పలయ్య, చిన్నగల్ల గణేష్, కాడిగల్ల భూపాల్,చిన్నగల్ల లక్ష్మీ నారాయణ, ఎంఆర్పిఎస్ మాజీ అధ్యక్షులు కాడిగల్ల సురేష్, ఎంఆర్పిఎస్ నాయకులు బొడ్డు శివ బాబు,మంద భాస్కర్, రొంపి శ్రీరాములు, మొల్గరం భరత్ చిన్నగల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ఆర్థిక చేయుత

*వలిగొండ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :*



కేంద్రంలో రామ్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండప ఉత్సవ కమిటీ సభ్యులకు, మండలంలోని అప్పారెడ్డి పెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ఆదివారం డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి 5000 రూపాయల చొప్పున నిమజ్జల ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండవ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పి మండల కమిటీ ఎన్నిక

మాడుగులపల్లి, సెప్టెంబర్ 07(ప్రభాత వార్త

ధర్మ సమాజ్ పార్టీ, డిఎస్పి మండల నూతన కమిటీని డి ఎస్ పి వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు అన్ని మండలాలలో నూతన కమిటీలా ఏర్పాటులో భాగంగా,ఆదివారం నియోజకవర్గం ఇంచార్జి తరి యల్లయ్య ఆధ్వర్యంలో, మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గా జిల్లా నగేష్ మహారాజ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా, రవి మహారాజ్, ప్రధాన కార్యదర్శిగా బాల రాజు మహారాజ్, కార్యవర్గ సభ్యులుగా, చిట్యాల క్రాంతి మహారాజ్, మట్టయ్య, సందీప్ మహారాజ్, కోశాధికారి గా చందు మహారాజ్, లనసభ్యులు గా కిరణ్, కార్తిక్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ధర్మసామాజ్



పార్టీమండలఅధ్యక్షునిగానన్ను ఎంపిక చేసినందుకు ప్రతిఒక్కరికి ధన్యవాదములు, పార్టీ అభివృధి కొరకు, బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలపై పోరాడుతానని తెలిపారు.




# నేడు అఖిలపక్ష సమావేశం

త్రిపురారం. ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రాదేశిక నియోజకవర్గ ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాల స్వీకరణకు ఈ నెల 8న ఉదయం 11:30 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో అ ఖిలపక్ష సమావేశం నిర్వహించ ను న్నట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. ఆదివారం ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎన్నికల కమిషన్ మార్గం నిర్దేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 6న ప్రదర్శించిన మండల/ జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ ముసాయిదా ఫోటో ఓటర్ల, పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాల స్వీకరణ కు నిర్వహించే ఈ సమావేశానికి ఆహ్వానించిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు రాతపూర్వక అభ్యంతరాలతో సకాలంలో హాజరు కావాలన్నారు.

# ఊరికి ఉపకారిగా.... నేనున్నాను.

ఆ పన్ను లకు అభయాస్తమందివడమే లక్ష్యం

. రఘువీర యువసేన ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు.

త్రిపురారం. ప్రభాతవార్త:

ఉమ్మడి శ్రీనివాస్ రెడ్డి. ఇది పరిచయమే లేని సుపరిచితమైన పేరు. ప్రభుత్వ ఉన్నతో ద్యోగిగా తమ విధి నిర్వహణలో క్షణం తీరిక లేకున్నా తనకు జన్మనిచ్చిన ఊరి రుణం తీర్చుకోవడంతోపాటు తనతో పాటు కలిసి జీవించిన గ్రామస్తుల ఆపదలు అవసరాలు తీర్చడమే లక్ష్యంగా ఆయన చేపడుతున్న పలు సంక్షేమ, సామాజిక సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. వివరాల్లోకెళ్తే మండలంలోని నీలాయిగూడెం గ్రామానికి చెందిన ఉమ్మడి శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి అల్వాల్ మున్సిపాలిటీలో డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న తాను తన పుట్టినఊరి పై మమకారంతో విధి నిర్వహణతో పాటు తమ గ్రామ ప్రజల వ్యక్తిగత, సామూహిక అవసరాలు తీర్చేందుకు రఘువీర్ యువసేన ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే మండలంలోని నీలాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల ఘం టూరావు క్యాంపులోప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ 2.5 లక్షల తమ సొంత ఖర్చుతో శుద్ధ జలాల ఉచితవాటర్ ప్లాంట్ ను ఆదివారం ఏర్పాటు చేశారు. దాని ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామానికి



విచ్చేసిన ఆయన గ్రామానికి చెందిన సుమారు 72 మంది నిరుపేదలకు రూ 72,000/ నీలాయి గూడెం గ్రామానికి చెందిన 92 మందికి రూ 92,000 / ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని నిరుపేద కుటుంబాలను ఆపదలో ఆదుకుంటూ వారి అభ్యున్నతికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. యువసేన ఆధ్వర్యంలో తమ సేవా కార్యక్రమాలను విస్తృతపరిచి అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జె ల సైదిరెడ్డి, ముడిమాళ్ళ సాగర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటయ్య, మలిగి రెడ్డి వెంకట్ రెడ్డి, వేముల నాగయ్య, వెంకన్న, లింగారెడ్డి, ముత్యాలు, రంగారెడ్డి తదితరులున్నారు.

# నేడు అఖిలపక్ష సమావేశం

ఎంపిడిఓ సంగీత

మాడుగులపల్లి, సెప్టెంబర్ 07 ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రాదేశిక నియోజకవర్గ ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాల స్వీకరణకు ఈ నెల 8న ఉదయం 11:30 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో అ ఖిలపక్ష సమావేశం నిర్వహించ నున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో టీ సంగీత తెలిపారు. ఆదివారం ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎన్నికల కమిషన్ మార్గం నిర్దేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 6న ప్రదర్శించిన మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ ముసాయిదా ఫోటో ఓటర్ల, పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాల స్వీకరణ కు నిర్వహించే ఈ సమావేశానికి ఆహ్వానించిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు రాతపూర్వక అభ్యంతరాలతో సకాలంలో హాజరు కావాలన్నారు.

# మృతదేహం లభ్యం

వేములపల్లి,సెప్టెంబర్ 07ప్రభాతవార్త



వినాయక నిమజ్జనం కార్యక్రమానికి వచ్చి సాగర్ ఎడమ కాలువలో పడి మృతి చెందిన అగామోత్కూర్ గ్రామానికి చెందిన యువకుడు పున్నా శివమణి (22) మృత దేహం పానుగోడు రిజర్వాయర్ వద్ద గుర్తించి నట్లు స్థానికులు తెలిపారు. తండ్రి మృత దేహానికి ఆదివారం దహన సంస్కారాలు చేయగా, అదే రోజు కొడుకు మృత దేహం లభించగా పోస్టు మార్టం నిమిత్తం దహన సంస్కారాలు చేయాల్సి ఉందనిబంధువులు, గ్రామస్తులు తెలిపారు.

# ప్రజల సంక్షేమమే మోదీ లక్ష్యం

మిర్యాలగూడ. సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



దేశ ప్రజల సంక్షేమమే మోదీ లక్ష్యం అని బీజేపీ పార్టీ మిర్యాలగూడ టూ టౌన్ అధ్యక్షులు పెద్ద బోయిన వెంకటరమణ యాదవ్ అన్నారు. జీఎస్టీ పన్నుల రేట్ల తగ్గింపు పట్ల ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ బస్టాండ్ ఎదుట బాణా సంచా పేల్చి మిఠాయి లు పంచి ప్రధాని మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాస్ రావు, వెంకటరమణలు మాట్లాడుతు జీఎస్టీ తగ్గింపు వల్ల పేద మధ్యతరగతి వర్గాల ప్రజలతో పాటు ప్రత్యేకించి రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అంతర్జాతీయ ఒప్పందాలు తుంగలో తొక్కిన ట్రంప్ భారత్ పై సుంకాలు పెంచినప్పటికీ, అభివృద్ధి చెందిన దేశాల నేతలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండడం ద్వారా దేశాన్ని ప్రగతిపథంలో నడుపుతున్న గొప్ప నాయకుడు మోదీ అని కొనియాడారు. ప్రజలంతా బీజేపీ పార్టీ కి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో నాయకులు సత్య ప్రసాద్, హనుమంత రెడ్డి, సజ్జల నాగిరెడ్డి ఎడ్ల రమేష్, లక్ష్మారెడ్డి, గుండ్లపల్లి శ్రీకాంత్, వేణు, శ్రీను, రాంప్రసాద్, రేణుక, నరేష్, సత్యనారాయణ, యాదగిరి, కిరణ్, కడియం సైదులు, జంగిలి రవికుమార్ యాదవ్. కొండేటి శేఖర్, బందారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరి బా పాఠశాలలో మెనూ అమలు చేయాలి

ఎస్ ఎఫ్ ఐ

మిర్యాలగూడ. సెప్టెంబర్ 7 ప్రభాత వార్త

మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామంలో నిర్వహిస్తున్న మాడ్గులపల్లి కస్తూరి బా పాఠశాలలో నిబంధనల ప్రకారం మెనూ అమలు చేయాలని ఎస్ ఎఫ్ ఐ డివిజన్ కమిటీ అధ్యక్షులు మూడవత్ జగన్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం ప్రతినిధులతో కలిసి పాఠశాలను సందర్శించగా ఉదయం 8 గంటలకు పెట్టాల్సిన టిఫిన్ 10: 45 నిమిషాలకు అందించినట్లు పేర్కొన్నారు. పాఠశాల ఎస్ ఓ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులకు సక్రమంగా మెనూ అందడం లేదన్నారు. మటన్, చికెన్, గుడ్లు, పండ్లు , స్నాక్స్ అందించడంలో జరుగుతున్న జాప్యం పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తున్న ఎస్ ఓ, వర్కర్లపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, మండల కార్యదర్శి మనీ, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అధికారులు బాధ్యతతో పనిచేయాలి

.ఎమ్మెల్యే

మిర్యాలగూడ. సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు తెచ్చిన వాటిని అమలు పర్చాల్సింది అధికారులేనని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ పనుల పురోగతి పై పబ్లిక్ హెల్త్, ఎలక్ట్రికల్, ఇరిగేషన్అధికారులతో ఆదివారం సమీక్ష సమావేశం ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే మాట్లాడారు. గుర్తించి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నాయకులు ఎంత చేసినా ప్రభుత్వం ఎంత చేసినా అధికారులు సక్రమంగా పనిచేయకపోతే వ్యవస్థలో మార్పులు రావని అన్నారు. రాజకీయ పదవులు శాశ్వతం కాదని, ఉద్యోగులే శాశ్వతం అన్న విషయం గుర్తించి నిజాయితీ గా ప్రజల తరుపున పనిచేయాలని కోరారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు అన్నారు. సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్. డి ఈ వెంకన్న. ఏడి కోడి రెక్క రవికుమార్ . ఏఈ రవీందర్ రెడ్డి వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

# ప్రీ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయ ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

అడ్డగుడూరు, సెప్టెంబర్ 07 ప్రభాతవార్త:

ప్రీ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయ, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో నర్ర సబిత ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు మండల కేంద్రంతో పాటుగా లక్ష్మీదేవికాల్వ, జానకీపురం గ్రామాలకు ప్రి ప్రైమరీ పాఠశాలలు ఎన్నికయ్యాయి. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ అర్హత కలిగి, 18 నుండి 44 ఏళ్ల వయస్సు మధ్య కలిగి ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, దివ్యాంగ అభ్యర్థులకు 10 సంవత్సరాల సడలింపు ఉంటుందని, స్థానికతను బట్టి నియామకం ఉంటుందన్నారు. ఈ నెల 12 లోపు ఆయా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తులను సమర్పించాలని ఆమె కోరారు.

# పేదల సంక్షేమమే మోడీ లక్ష్యం

### జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి

**నేరేడుచర్ల, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**

పేదల సంక్షేమమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యమని జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్లలో ప్రధాన కూడలి వద్ద బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆమె మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేయడం పేద,రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట నిచ్చిందన్నారు,జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీపేద,మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోందన్నారు.కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్ టీ సంస్కరణలు పేదల అభ్యున్నతికి దోహదపడుతుందన్నారు. కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దమని తెలిపారు.దసరా,బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ ఇచ్చిన బహుమతిఅనికొనియాడారు.నిత్యఅవసరమైన నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్, ఇలా అన్నీ 18 నుంచి కేవలం 5 కి తగ్గించిందని, రోజువారీ అవసరాలపై భారీ ఉపశమనం లభించిందని హర్షం వ్యక్తం చేసారు,ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ, మండల అధ్యక్షులు



కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి, గరిడేపల్లి పాలకీడు మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, రమావత్ నరినాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి,గుండ్రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ప్రార్ధనపోయిన విజయ్ కుమార్,బిజెపి నాయకులు బాల వెంకటేశ్వర్లు, తాళ్ల నరేందర్ రెడ్డి,కాటూరి శేషగిరిరావు,జూలూరి అశోక్,కాలం నాగయ్య, ఏమిరెడ్డి శంకర్‌రెడ్డి,మెట్టు శ్రీనివాస్‌రెడ్డి,రామినేని కృష్ణయ్య,జనగల శ్రీనివాసు,చంద్రశేఖర్‌రెడ్డి,మెట్టు మధుసూదన్‌రెడ్డి,తాళ్లూరి రమేష్ నాయుడు,ఉరిమిళ్ళ రామ్మూర్తి,బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సమ్మెట నాగరాజు, గుగులోతు రాజు నాయక్, చెరకు రాము, బుస్సా విమల, వేచూరి కృష్ణవేణి, కొప్పుల రాంరెడ్డి, జూలకంటి సందీప్, పుల్లంలా సైదులు, బండ్లపల్లి సైదులు, నర్సింగ్ నాగ సైదులు, కుక్కలకు లక్ష్మయ్య, హిందూజా, కొండ శ్రీను, మాలోత్ లక్ష్మణ్ నాయక్, అంబటి నాగేశ్వరరావు, రూపావత్ మగతా నాయక్, విద్యాసాగర్, నాగేశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేరీమాత జీవితం విశ్వాసానికి త్యాగానికి స్ఫూర్తి

**హుజూర్‌నగర్ టౌన్ ,సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**



మేరీమాత జీవితం విశ్వాసాని కి, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని, విచారణ గురువులు ఫాదర్ వేముల సాగర్‌రాజు తెలిపారు.ఆదివారం హుజూర్‌నగర్ పట్టణం లోని సెయింట్ జోసెఫ్ చర్చి లో మేరీమాత జన్మదిన వేడుకలను క్యాథలిక్ విశ్వాసులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్యాథలిక్ విశ్వాసులు కొవ్వొత్తులతో,పూలమాలల తో మేరీమాత స్వరూపాన్ని ప్రార్థించి ఆరాధించారు. కార్యక్రమం లో ఫాదర్ సాగర్ రాజు మేరీ మాత జనన వృత్తాంతాన్ని గురించి తెలియజేస్తూ లోక రక్షకుడు ఏసు క్రీస్తు మాతృమూర్తి గా,అందరి ఆధ్యాత్మిక తల్లీ గా పవిత్రమైనది గా జన్మించడం జరిగిందని అన్నారు.పాపపు చీకటి నీడలో ఉన్న ఈ ప్రపంచం మేరీమాత రాకతో వెలుగును చూసిందని తెలిపారు.సమస్త మానవాళి పాపాలను క్షమించే క్రీస్తు తల్లిగా యావత్ ప్రపంచాని కి లోకమాత గా నిలిచిందని పేర్కొన్నారు.తదనంతరం దివ్య పూజాబలి సమర్పణ చేసి దివ్య సప్రసాదాన్ని భక్తులకు అందించారు.ఈ కార్యక్రమంలో సిస్టర్స్ అనిత సుందరి,పుష్ప,బాల సుందరమ్మ అలాగే అధికసంఖ్యలో క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ ఎంపికలో వ్యాయామ ఉపాధ్యాయులను మరిచిన విద్యాశాఖ

**మేళ్లచెరువు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**

గురుపూజోత్సవ కార్యక్రమాలలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల పనితీరు గమనించి 40 మందిని ఉత్తమ గురువులుగా ఎంపిక చేశారు. ఈనెల 9వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉత్తమ అవార్డులను ఈ 40 మంది ఉత్తమ గురువులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేసి ఉత్తమ గురువులను గౌరవిస్తారు.ఎంపిక చేసిన 40 మంది ఉత్తమ గురువులలో ప్రధానోపాధ్యాయులను, స్కూల్ అసిస్టెంట్లను, ఎస్‌జిటిలను ఎంపిక చేసి వ్యాయామ ఉపాధ్యాయులను పూర్తిగా మరిచిపోయారు. గ్రామస్థాయి నుంచి మండల, డివిజన్,జిల్లా, రాష్ట్రం, దేశం, జాతీయ స్థాయిలో విద్యార్థులకు క్రీడలపోటీలు శ్రద్ధగా,ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడారం గమునకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థులను క్రీడారంగంలో ప్రతినిత్యం చదువులతోపాటు సమానంగా ప్రోత్సహిస్తున్నారు.విద్యార్థులను క్రీడారంగం లో తీర్చిదిద్దేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతినిత్యం చాలా కృషి చేస్తున్నారు.క్రీడారంగంలో విద్యార్థులను తీర్చిదిద్దే వ్యాయామ ఉపాధ్యాయులను ఉత్తమ అవార్డు ఎంపికలలో జిల్లా విద్యాశాఖ క్రీడలను,వ్యాయామ ఉపాధ్యాయులను పూర్తిగా మరిచిపోవడంపట్ల క్రీడాకారులు,విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, క్రీడాభిమానులు,అనేక స్థాయిలో ఉన్న ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తూ తక్షణమే ఉత్తమ అవార్డుల ఎంపిక లో కనీసం 10మంది వ్యాయామ ఉపాధ్యాయులను ఎంపిక చేయాలని ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని క్రీడారంగానికి న్యాయం చేయాలని వ్యాయామ ఉపాధ్యాయులను గౌరవించాలని కోరుతున్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం

**నేరేడుచర్ల సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**



జిల్లా ఆర్యవైశ్య సంఘం పిలుపుమేరకు ఆదివారం నేరేడుచర్లలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు.స్థానిక జర్నలిస్టులు టిఎన్ స్వామి, దొంతిరెడ్డి కరుణాకర్ రెడ్డి,అలక సైదిరెడ్డి,బుడిగ శంకర్, చామకూరి వీరయ్య,యుగంధర్, రవీందర్, రామకృష్ణ, కే సైదులు,పుల్లారావు,బాలకృష్ణ,కొప్పు సోమేశ్వర్ గౌడ్,ఆరు సైదులు,ఏం సతీష్,వెంకట్రావులను పూలమాలలతో శాలువాలతో జ్ఞాపకల తో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ సమాజంలో వివిధ రంగాల వారు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీలు ప్రభుత్వము అధికారులు చేపట్టిన కార్యక్రమా లను వారధిగా ఉంటూ ప్రజలకు అందిస్తున్న సమాచారం అభినందనీయ మని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు రాచకొండ శ్రీనివాసరావు,కందిబండ శ్రీనివాసరావు, పోలా విశ్వనాథం, కొత్త లక్ష్మణ్,పోలిశెట్టి వెంకటేశ్వర్లు,ఊటుకూరి నటరాజ్, భువనగిరి అంజయ్య, జూలూరుఅశోక్,గేల్లీ లక్ష్మీనరసింహారావు, మురారి శెట్టి రమేష్, ఉప్పల పుల్లయ్య, గుంటూరు శీను, తడకమళ్ళ పరమేశం, చెరుకు రాము, నీల రామ్మూర్తి చందా కిషన్, వజ్రపు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ స్ఫూర్తి లెజెండరీ అవార్డుకు ఎంపికైన చేపూరి నరసింహాచారి

**హుజూర్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన విశ్వకర్మ నాయకుడు చేపూరి నరసింహచారి విశ్వకర్మ విజ్ఞాన ఆధునిక ధార్మిక కళాపరిషత్ జాతీయ సాహితీ సాంస్కృతిక సామాజిక సేవసంస్థ అండ్ తెలుగు ఇండి యన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో కృషి చేసిన వారి కిచ్చే విశ్వకర్మ స్ఫూర్తి లెజెండరీ అవార్డుకు ఎంపికయ్యారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం లో ఈనెల 14వ శ్రీ రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించే కార్యక్రమం లో భాగంగా ముఖ్యఅతిథుల సమక్షం లో ఆయనకు అవార్డు అందజేయనున్నట్లు, నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరచారి ,చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చార్యులు తెలిపారు.




# రాయితీపై వ్యవసాయ పనిముట్లకు 15వ తేదిలోపులో దరఖాస్తులు ఇవ్వాలి

**మేళ్లచెరువు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**



స్థానిక మండల వ్యవసాయ కార్యాలయం లో ఆదివారం జరిగిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జాకోత్ పద్మ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వ్యవసాయ పనిముట్లను ఎస్సీ,ఎస్టీ,మహిళ, 5 ఎకరాల లోపు చిన్నకారు,సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీపై పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్లను అందజేయడం జరుగుతుం దని,రైతులు ఈనెల 15వ తేది లోపులో దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. దరఖాస్తు ఫారంతోపాటు పట్టా దారు పాస్ పుస్తకం జిరాక్స్, అధార్‌కార్డు జిరాక్స్,ట్రాక్టర్‌కు సంబంధించిన పనిముట్లు అయితే ట్రాక్టర్ ఆర్‌సి జిరాక్స్ ,రెండు పాస్‌పోర్ట్ ఫోటోలు దరఖాస్తులకు జతపరిచి ఇవ్వాలని కోరారు. రైతులకు ఉపయోగం కోసం వ్యవసాయ అభివృద్ధి కోసం 1.చేతితో మరియు బ్యాటరీతో మందు కొట్టే పంపులు.2.పవర్ తైవాన్ స్ప్రేయర్లు, 3.రోటివేటర్లు, 4.విత్తనములు మరియు ఎరువుల డ్రిల్స్, 5.ట్రాక్టర్‌తో దున్నే పనిముట్లు కల్టివేటర్,డిస్కో, ఆర్‌కోనాగలి, దమ్ముచక్రాలు, 6.పొలం గట్టు వరాలు చెక్కే యంత్రాలు, 7.పవర్‌వి డర్బ్, 8.బ్రష్ కట్టర్స్,9. పవర్ ట్రిల్లర్స్, 10. మొక్కజొన్నలు ఒలిచే యంత్రం, 11. వరిగడ్డి కట్టలు కట్టే యంత్రం మొదలైన వ్యవసాయ పనిముట్లు రాయితీల పై కావలసిన రైతులంతా వెంటనే దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గాయపడిన నిరుపేద కుటుంబానికి ఆర్యవైశ్య సంఘం చేయూత

**నేరేడుచర్ల, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**



నేరేడుచర్ల పట్టణంలోని ఆర్యవైశ్య పేద కుటుంబానికి జగిని శ్రీనివాస్ ఇటీవల ప్రమాదానికి గురై కాలు ఆపరేషన్ చేయగా చికిత్స ,జీవనోపాధికి జిల్లా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దాతల నుండి సేకరించిన 43000రూపాయలతో పాటు నిత్యావసర సరుకులను ఆదివారం అందజేశారు,ఊహించని విధంగా ప్రమాదాలకు గురైన, అనారోగ్య పరిస్థితి చేకూరిన తమ దృష్టికి తెస్తే సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు పేర్కొన్నారు.ఆర్థిక సహాయం అందజేసిన వారిలో ఆర్యవైశ్య సంఘం నాయకులు రాచకొండ శ్రీనివాస రావు, కందిబండ శ్రీనివాసరావు,ఊటుకూరి నటరాజు,కొత్త లక్ష్మణ్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు,ఉప్పలపుల్లయ్య,కందిబండనాగేశ్వరరావు,గజ్జల కోటేశ్వరరావు, వజ్రపు శ్రీనివాస్, వజ్రపు పెద్ద వెంకటేశ్వర్లు, కందిబండ సైదయ్య, పోతుగంటి సత్యనారాయ, నీలరామ్మూర్తి, చందా కిషన్, గుంటూరు శ్రీనివాస్, వీరవెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ద్వారా బంధనం

**మఠంపల్లి. సెప్టెంబర్ 07 ప్రభాతవార్త.**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మహార్నివేదన అనంతరం ఆలయ అర్చకులు ద్వార బంధనం చేశారు. ఆదివారం సాయంత్రం సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్నందున ఆలయ ప్రధానద్వారాన్ని మూసివేశారు.తిరిగి సోమవారం ఉదయం ఆలయ సంప్రోక్షణానంతరం పది గంటలకు స్వామివారి దర్శనానికి భక్తులకు యధావిధిగా అనుమతి ఇవ్వనున్నారు.ఆలయంలో పూజలు జరగనున్నాయి. సోమవారం ఆర్జిత సేవలు అనగా నిత్య కళ్యాణం వాహనాల పూజలు నిలిపివేస్తున్నట్టు ఆలయ అనువంశిక ధర్మకర్త లు చెన్నూరి మట్టపల్లి రావ్ విజయ్ కుమార్ ఈవో సిరికొండ నవీన్ అర్చకులు తెలిపారు.

## మాంటిసోరి హై స్కూల్లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**రాజాపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన రాజాపేట లోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. టీచర్స్ డేను కూడా ఘనంగా జరుపుకున్నారు. జ్ఞాపకాలుగా నిలిచే విధంగా పాఠశాల ప్రాంగణంలో జరుపుకున్నారు.ఈ కార్యక్రమం ఉత్సాహం, సృజనాత్మకత, గురువులపట్ల కృతజ్ఞతాభావంతో నిండిపోయింది.సెల్ఫ్ గవర్నమెంట్ డే సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, నిర్వాహకులు, నాయకుల పాత్రల్లో వ్యవహరించి తమ నాయకత్వ నైపుణ్యాలను, బాధ్యతా భావాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమం వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, క్రమశిక్షణ, సహనం, అంకితభావం వంటి విలువలను అవగాహన చేసుకునే అవకాశాన్ని కల్పించింది.టీచర్స్ డే వేడుకలు మరింత వైభవంగా సాగాయి. విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు, పాటలు, స్కిట్స్ తో వేదికను అలరించారు. హృదయపూర్వక ప్రసంగాలు ఉపాధ్యాయుల ప్రాధాన్యతను, వారి మార్గదర్శకత్వం పిల్లల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో కీలకమైనదని ప్రతిపాదించాయి. పాఠశాల నిర్వహణ సిబ్బంది విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, ఉపాధ్యాయులు నిజమైన దేశనిర్మాతలు అని, ఇటువంటి వేడుకలు గురువులువిద్యార్థుల మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. చివరగా మిఠాయిల పంపిణీ ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది. ఈ వేడుక గౌరవం, కృతజ్ఞత, ప్రేరణలతో అందరి హృదయాల్లో నిలిచిపోయింది. విద్యాశాఖ మంత్రిగా ఎం. సాన్వి, జిల్లా కలెక్టర్ గా ఎం.డి. జాహిద్, డిప్యూటీ కలెక్టర్ గా ఎం. గ్రేసీ, తహసిల్దార్ గా కె. ఉమామహేశ్వరి, డీఈవోగా టి. అక్షయ, ఎంఈఓ గా కె. మనస్విని, డిప్యూటీ డిఇఓగా ఎం డిప్యూటీ డిఇఓగా ఎం. మాధురి, పాఠశాల కరస్పాండెంట్ గా ఎం. అశ్విత, ప్రిన్సిపాల్ గా జి. భావన, వైస్ ప్రిన్సిపాల్ గా జే వైస్ ప్రిన్సిపాల్ గా జె.లోకేష్, లో చక్కగా వ్యవహరించినట్లు ఉపాధ్యాయులుగా తమ పాత్రను అద్భుతంగా రాణించినట్లు ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం తెలుపుతూ అభినందించారు. బహుమతి ప్రధానం చేశారు.

## సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం ముసివేత

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:**

సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం యాదగిరిగుట్ట తిరుమలగా పేరుగాంచిన శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయం ముసివేశారు.తిరిగి సోమవారం ఉదయం ముడు గంటలకు తెరవనున్నట్లు ఆలయ అధికారులు తెలియజేసారు.ఆది,సోమవారం మధ్య ఈ సంపూర్ణ చంద్రగ్రహణం సంభవిస్తుందని ఆలయ పండితులు వెల్లడించారు.ఆదివారం రాత్రి 8:58 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమవుతుందని 8వ తేదీ తెల్లవారుజామున 2:25 గంటలకు చంద్రగ్రహణం ముగుస్తుందని తెలిపారు.రాత్రి 8:58 కి ప్రారంభమై అర్ధరాత్రి 2:25 గంటల వరకు ఎక్కువ సమయం కనిపించే అవకాశం ఉంది. ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుంది.ఇదిలా ఉండగా రెండూవేల ఇరవై రెండవ సంవత్సరంలో భారత్ నుంచి అత్యంత ఎక్కువ సేపు కనిపించే సంపూర్ణ



చంద్రగ్రహణంగా నిలవనుందని ఖగోళ శాస్త్రవేత్తలు తెలిపారు. అలాగే రెండు వేల పద్దెనమిది జూలై ఇరవై ఏడు తర్వాత భారత్లోని అన్ని ప్రాంతాల నుంచి సంపూర్ణ చంద్రగ్రహణాన్ని వీక్షించడం ఇదే మొదటిసారి కానుందని పుణెలోని నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రోఫిజిక్స్ లో అసోసియేట్ ప్రొఫెసరా పనిచేస్తున్న దివ్యా ఒబెరాయ్ చెప్పారు. మళ్లీ ఇలాంటి సంపూర్ణ చంద్రగ్రహణం చూడాలంటే రెండూవేల ఇరవై ఏనమిది డిసెంబరు ముప్పై ఒకటవ తేదీ వరకూ వేచి చూడాలన్నారు.

## కేరళ లోని మున్నార్ తేయాకు తోటలను, సుందర ప్రదేశాలను వీక్షించిన ఆర్యవైశ్య బృందం

**రాజాపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**



రాజపేట మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో నెలకొల్పిన నవరాత్రి ఉత్సవాల గణనాథుని నిమజ్జన ఆర్యవైశ్య బృందం ఆదివారం కేరళ రాష్ట్రంలోని తేయాకు తోటలను,సుందర ప్రదేశాలను మున్నార్ ప్రాంతంలో వీక్షించారు. ఉదయం 8 గంటల నుండి రాత్రి వరకు గులాబీ తోటలు, 1944 సంవత్సరంలో స్వాతంత్రానికి ముందు నిర్మించిన డ్యాం, వాటర్ ఫాల్స్, ఎత్తైన కొండలు, ఇతర సుందర ప్రదేశాలను దర్శించడంతోపాటు తేయాకు తోటలను పరిశీలించారు. ఆరోగ్యం కోసం, మందుల తయారీకి అవసరమైన చెట్ల పెంపకం విధానాన్ని తెలుసుకొని పలు అనుమానాలకు నివృత్తి పొందారు. స్థానికుల ద్వారా గైడ్ ద్వారా పూర్తి వివరాలు అడిగి తెలుసుకుని ఆనందం ఆశ్చర్యం పొందారు. మున్నారు ప్రదేశంలోనే వంటలు వండుకొని సామూహికంగా భోజనం చేశారు. మున్నార్ ప్రాంతం ఆరోగ్యకరమైన మొక్కల చెట్ల పెంపకంతో పాటు ఆహ్లాద వాతావరణాన్ని అందిస్తూ టూరిస్టులకు ఎంతో ఆనందాన్ని ఇస్తున్న ప్రాంతమని ఆర్యవైశ్యులు కితాబిచ్చారు.ఈ కార్యక్రమంలో బెజగం నాగ భూషణం,మార్త జగదీశ్వర్,నంగునూరు రాజు, బెజుగం శ్రీనివాసులు, గంగిశెట్టి రాజు,బుడమ సత్యనారాయణ,పుల్లూరు శ్రీనివాసులు,బెజుగం సంతోష్,పెద్ది సంతోష్,ఉప్పల శ్రీనివాసులు,ఉప్పల రమేష్ తదితరులున్నారు.



## తండ్రికి తలకోరివి పెట్టిన తనయ

**ఆలేరు ,సెప్టెంబర్ 7 ,ప్రభాతవార్త:**



ఆలేరు మున్సిపాలిటీ ఆరో వార్డు బహదూర్ పేటకు చెందిన కూళ్ల బీరయ్య మృతి చెందడంతో ఆయనకు కుమారు లు లేకపోవడంతో పెద్ద కుమార్తె మల్లమ్మ తల గొరివి పెట్టింది.ఈ సందర్భంగా ఆరోవార్డు కాంటెస్ట్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు ప్రార్థవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కురుమసంఘం అధ్యక్షుడు గవ్వల నరసింహులు, పేరపు రాములు, పెద్ద కురుమ అయిలయ్య,కుళ్ళ సత్తయ్య, కుల్ల రామ్ నరసయ్య, వట్టిపెల్లి మొగలి మల్లయ్య ,కూళ్ళ సిద్ధులు, కుండే సంపత్,వట్టిపల్లి సిద్దిరాజు,శ్రీనివాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## హరే రామ హరే కృష్ణ మఠం బృందం ఆలయ ఈ ఓ తో సమావేశం

**యాదగిరిగుట్ట ,సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:**

ఆదివారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి దర్శనార్థం పురస్కరించుకొని హరే రామ హరే కృష్ణ మఠ పీఠం సంభంధిత సత్య గౌర చంద్ర దాస స్వామిజీ,అధ్యక్షులు బృందం హరే కృష్ణ మూవ్ మెంట్ హైదరాబాద్ సభ్యులు, ఆలయ ఈ ఓ ఎస్ వెంకట్రావు ఐ ఏ ఎస్, తో ముఖకుఖి సమావేశం లో పాల్గొని ఆలయ అభివృద్ధి పనులు భక్తుల సౌకర్యార్థము సంబందించి పలు వైదిక, ధార్మిక అంశముల గూర్చి కార్యనిర్వాహణాధికారి శ్రీ ఎస్ వెంకట్రావ్ , దేవస్థాన ఆనువంశిక చైర్మన్ నరసింహ మూర్తితో సంప్రదించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డి ఈ ఓ దొర్భాల భాస్కర్ తదితరులున్నారు.




## రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధులతో సమావేశం

**తుర్కపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**



జెడ్పిటిసి,ఎంపిటీసీ ఎన్నికల్లో భాగంగా తుర్కపల్లి మండలంకు చెందిన ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్లలో అభ్యంతరాలు పరిశీలించిన విషయమై అన్ని రాజకీయపార్టీల మండల స్థాయి ప్రతినిధులతో నేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు.ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమావేశం లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## యూరియా కోసం యుద్ధం చేస్తున్న రాజపేట రైతన్నలు

**రాజాపేట,సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:**



రాజపేట మండల రైతులు యూరియా కోసం యుద్ధాలు చేస్తూనే ఉన్నారు.కావలసింది కొండంత వస్తుంది గోరంత యూరియా బస్తాలు కావడంతో అన్నదాతలు అవసరమైన బస్తాల కోసం వచ్చిపోతూనే ఉన్నారు. నిరుత్సాహంగా చెబుతున్నారు.అవసరమైనంత యూరియా వారం రోజుల్లోగా అంది ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.సకాలంలో పంటకు యూరియా అందకపోవడంతో పంట దిగుబడి తక్కువ రానుందని రైతులు హెచ్చరిస్తున్నారు.

## వినాయకుని లడ్డూను వేలం పాటలో దక్కించుకున్న రాజేశ్వరి శ్యామ్

**ఆలేరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణంలో గల క్రాంతినగర్ మంతపురి రోడ్డు నందు గణేష్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని లడ్డు వేలం పాటను ఆలకుంట్ల రాజేశ్వరి శ్యామ్ ఒకలక్ష 55 వేల రూపాయలకు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ వినాయకుని లడ్డూని వేలంపాటలో దక్కించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గణేష్‌యూత్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త



# బిఆర్ఎస్ నాయకుల పైన పోలీసులు అక్రమ కేసులు పెడితే సహించేది లేదు

మాజీమంత్రి , శాసనసభ్యులు .గుంటకండ్ల జగదీష్ రెడ్డి.

సూర్యాపేట, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ నాయకుల పైన పోలీసులు అక్రమ కేసులు పెడితే సహించేది లేదని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి,అన్నారు.ఆదివారం దురాజ్ పల్లి లో సూర్యాపేట కౌన్సిలర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాషా అక్రమ అరెస్టును ఖండిస్తూ మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మీడియా తో మాట్లాడారు.తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుందని,మంత్రులకు పాలన చేతకాక పోలీస్ లను ముందుపెడుస్తున్నారని అన్నారు.ప్రజలనుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగిస్తున్నారని తెలిపారు.బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా పైన అక్రమ కేసులు పెడుతుయూరియా లైన్ వీడియో తీసి పెట్టినా కేసులు పెట్టడం దుర్మార్గం అనిఅర్ధం లేని కేసులో అర్ధరాత్రి అరెస్టులు అక్రమం అన్నారు.మాజీ కౌన్సిలర్ ను ఓ తాగుబోతు ఇచ్చిన పిర్యాదుతో పోలీసులు అరెస్ట్ చేయడం దుర్మార్గం ఎంతవరకు కరెక్ట్ ప్రజలే అర్థం చేసుకుంటారని అన్నారు.ప్రజల ఒత్తిడితోనే ఈరోజు పోలీసులు తలొగ్గి మాజీ కౌన్సిలర్ భాషను పోలీసులు విడిచిపెట్టడం జరిగిందని తెలిపారు.చట్టవిరుద్ధంగా పోలీసులు నడుచుకోవద్దని ప్రజల ఒత్తిడితోనే ప్రభుత్వం మెదల వంచాలని,తెలియజేశారు.ఇటువంటి ఉద్యమాలు కేవలం కార్యకర్తలను విడిపించుకోవడం కోసమే కాదు ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు,కొనసాగుతాయని, పిలుపునిచ్చారు. ప్రజల్లో 6 గ్యారంటీల్లో మీరు చేస్తున్న మోసాలు ఒకటొకటిగా ఎండగడుతుఎన్ని కేసులు పెడతారో. ఎంత మందిని జైల్లో పెడతారో తేల్చుకుంటాన్నా,ఉద్యమాలు. ఇటువంటి కేసులు మాకు కొత్త కావన్నారు.ప్రజా ఉద్యమాలు మొదలైతే. పోలీసులు



కూడా మిమ్మల్ని కాపాడలేరని,ప్రజల అండ ఉన్నంతవరకు ఇటువంటి కేసులు భయపెట్టలేవునిసూర్యాపేట, నల్లగొండ ఎస్పీలకు మరోమారు చెబుతున్నానని లా అండ్ ఆర్డర్ అదుపుతప్పొద్దని సూచించారు.పోలీస్ అధికారులను చట్ట ప్రకారం పని చేసేటట్టు చేయాలని,ఒకపక్క గంజాయి మూకలతో సమాజం తప్పుదోవ పడుతుంటేముందు వాటిపై దృష్టి పెట్టండని సూచన చేశారు.ఈ అక్రమ కేసులపై పెట్టే శ్రద్ధ యూరియా ఇవ్వడం పై పెడితే బాగుంటుందని హితవు పలికారు.చిల్లర కేసులకు బి ఆర్ ఎస్ శ్రేణులు, భయపడే పనిలేదని,కార్యకర్తలకు మనోధైర్యం ఇచ్చారు. మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, ఉప్పల ఆనంద్, గుర్రం సత్యనారాయణ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మారం పవిత్రకు అభినందనలు తెలిపిన మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు

పెన్ పహాడ్,సెప్టెంబర్ 7( ప్రభాతవార్త )



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈనెల 5వ తేదీన ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా జాతీయ అవార్డు తీసుకున్న పెన్ పహాడ్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో విధులు నిర్వహిస్తున్న జీవశాస్త్రం ఉపాధ్యాయురాలు మారం పవిత్రను సూర్యాపేట మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్. టీపిసిసి కార్యదర్శి తూముల భుజంగరావు ఆమెను అభినందించారు. అమెరికాలో ఉన్న ఆయన విలేకరులతో శనివారం మాట్లాడుతూ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పెన్ పహాడ్ మండలం పేరు ప్రఖ్యాతి నిలబెట్టిందని ఆయన అన్నారు. ఉపాధ్యాయురాలు పవిత్ర కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడం కాక ప్రోత్సహిస్తూ వారిని అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన తెలిపారు.

## చిల్లర గాళ్ళ పంచాయతీని కాంగ్రెస్, పార్టీకి,అంటగట్టాలనుకుంటున్న రాజకీయ అవివేకం

సూర్యాపేట, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:

చిల్లరగాళ్ల పంచాయతీ,ఆ పంచాయతీకి కాంగ్రెస్ పార్టీకి ఎం సంభంధం, లేదని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజాద్ అలీ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 5వ వార్డుకు చెందిన నాయకుడి అరెస్టుకు కాంగ్రెస్ పార్టీకి సంభందమే లేదు,ఫిర్యాదుదారుడే నేను కాంగ్రెస్ లో లేను బిఆర్ఎస్ పార్టీ వ్యక్తిని అని సోషల్ మీడియాలో పెట్టిన ఈ రాజకీయ అవివేకులకు ఎందుకు అర్ధం కావడం లేదుజిల్లా పరిషత్ కో అప్షన్ సభ్యుడిగా రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలో చేరి డబ్బులు పెట్టి కౌన్సిలర్ పదవి కొనుకున్న బాషా ప్రజల మద్దతుతో ఏనాడూ గెలవలేదు . అతను ప్రజా నాయకుడెలా అయ్యాడు,బాషా చరిత్ర ఏమిటో దురాజ్ పల్లి లోని రాయి రాయిని, పెద్ద గట్టు లింగన్నను అడుగు ,అక్కడి ప్రజలను అడిగి తెలుసుకో,చిల్లరగాళ్ల పంచాయతీని కాంగ్రెస్ పార్టీకి అంటగట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నావ్,నువ్వన్న తాగుబోతు మీ పార్టీలోని కార్యకర్తే అనే విషయం మర్చిపోకు,తాగుబోతుని చేసింది మీరే అని పిర్యాదుదారుడు సోషల్ మీడి యాలో పెట్టిన విషయం గుర్తు తెచ్చుకో,నిత్యం మీడియాలో ఉండాలనుకోవడం కోసమే ఇలాంటి పత్రిక సమావేశాలు,సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్ గా ఐత న్నావ్ రోజురోజుకు,నువ్వు మాకు రెండేళ్ళ గడువిచ్చినం అంటున్నవ్ కదా తెలంగాణ ప్రజలు మీకు పదేండ్లు గడువిచ్చిండ్రు,కాంగ్రెస్ పార్టీ పై బురద చల్లే బుద్ది ఇకనైనా మానుకో,ఒక వ్యక్తి పై పిర్యాదు వస్తే పోలీస్ స్టేషన్ కు పిలిపించి



విచారించడం తప్పు,శాంతి భద్రతలను కాపాడే బాధ్యత పోలీసులది అలాంటి పోలీస్ వ్యవస్థనే హెచ్చరిస్తావా,జయహో లు కొట్టించుకొని, పార్టీ కార్యక్రమాలకు గిన్నెలు మోయించినట్లుగా మేము ఆలా ఎం చేయించట్లే వారి పట్ల మేము ఎప్పుడైనా గౌరవంగానే ఉన్నాం.అధికారం లో ఉన్న అనే భ్రాంతిలో ఉన్నావ్ ఇంకా నీకు అధికార మత్తు దిగలేదు.ప్రతి విషయాన్నీ రాద్ధాంతం చేయాలనే దిశగా ఉన్నావ్ ఇకనైనా ఇలాంటి ప్రకటనలు మానుకోవలని,అన్నారు.

## కట్టెల కామేశ్వరమ్మ మృతికుటుంబానికి తీరనీ లోటు

. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు

పెన్ పహాడ్, సెప్టెంబర్ 7( ప్రభాత వార్త)



కట్టెల కామేశ్వరమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన నవ తెలంగాణ విలేకరి కట్టెల విజయ్ కుమార్ మాతృమూర్తి కట్టెల కామేశ్వరమ్మ 75 అనారోగ్యంతో గురువారం మృతి చెందగా ఆదివారం ఆమె దశదిన కార్యక్రమం సందర్భంగా సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు మృతురాలికి నలుగురు కుమారులు ముగ్గరు కుమార్తెలు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యదర్శి షేక్ సయ్యద్, కీర్తి ఎలమంచయ్య, కత్తి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధితో మహిళ మృతి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడి

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



:డెంగ్యూ వ్యాధితో మహిళ మృతి చెందిన సంఘటన భువనగిరి మండల పరిధిలోని వడాయిగూడెం గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వల్లాల బుజ్జమ్మ రెండు రోజుల క్రితం డెంగ్యూ వ్యాధితో బాధపడుతుండగా హాస్పిటల్లో జాయిన్ చేయగా,ప్లేట్లెట్స్ తగ్గాడంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మరణించింది. విషయం తెలుసుకున్న భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆదివారం బుజ్జమ్మ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య, మండల అధ్యక్షుడు జనగాం పాండు,నీల ఓం ప్రకాష్ గౌడ్, గుండు ముత్తయ్య గౌడ్, శెట్టి శ్రీకాంత్, యాదగిరి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండమడుగు బీఆర్ఎస్ గ్రామ శాఖ ఎన్నికలు

బీబీనగర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



మండలంలోని కొండమడుగు బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ కమిటీ ఎన్నికలను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ఏకగ్రీవంగా కనకబోయిన రాజా మల్లేష్, ప్రధాన కార్యదర్శి గా ఎండి మున్నా, ఉపాధ్యక్షులుగా కడిగళ్ళ బాబూరావు దొడ్డి రమేష్, కోశాధికారిగా బద్దం మాధవరెడ్డి,సహాయ కార్యదర్శి గా మట్ట లింగం గౌడ్ లనుఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దలు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు

సూర్యాపేట, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్ర, నిమర్జనం కార్యక్రమాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు. ఉత్సవం ఎలాంటిదైనా అన్ని వర్గాల ప్రజలు సోదరాభావంతో జరుపుకున్నారు, గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకున్న స్ఫూర్తి భవిష్యత్తులో కూడా చూపాలని ఎస్పీ ఈ సందర్భంగా కోరారు. ఉత్సవం ఏదైనా ప్రజలంతా సంతోషంగా నిర్వహించుకోవాలని జిల్లా పోలీస్ శాఖ తరపున పూర్తి భద్రత రక్షణ ఎల్లప్పుడు కల్పించడం జరుగుతుందని అన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి, జిల్లా పోలీస్ లకు సహకరించిన ప్రజలకు, ఉత్సవ కమిటీలకు, భక్తులకు, ముఖ్యంగా సమయ స్ఫూర్తి చూపిన యువతకు ఎస్పీ గారు ఈ సందర్భంగా అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేసిన అన్ని శాఖల అధికారులకు, బందోబస్తు నిర్వహించిన పోలీసు సిబ్బందికి అందరికి అభినందనలు తెలిపారు.

## యూరియా కొరత ను నివారించాలని ధర్నా

గుండాల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

జిల్లాలో కొనసాగుతున్న యూరియా కొరతపై సిపిఎం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండాల మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట ఆదివారం ధర్నా నిర్వహించి రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ యూరియా కొరతను తక్షణమే నివారించి, పంటలకు సరిపడా ఎరువులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సిఈవో ఏలె నాగయ్యకు వినతిపత్రం అందజేశారు.కల్లూరి మల్లేశం మాట్లాడుతూ, వానాకాలం పంటలకు అవసరమయ్యే ఎరువులను ముందుగానే నిల్వ చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. గుండాల మండలంలో వరి 13,000 ఎకరాలు, పత్తి 9,020 ఎకరాలు, పెసర 24 ఎకరాలు, కంది 313 ఎకరాలు , ఇతర పంటలు సాగు చేస్తున్నారని



వివరించారు. రైతులకు సరిపడా యూరియాను వెంటనే అందించకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు, మండల కమిటీ సభ్యులు యండి ఖలీల్, లింగయ్య, సోమయ్య తదితరులు రైతులతో కలిసి పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



## గణనాధుడికి ఘనంగా నిమజ్జన వేడుకలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలోని గాంధీ పార్కులో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ఆదివారం చివరి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో దాడి సురేందర్‌రెడ్డి రూ.22116లు అధికంగా పాట పాడి కైవసం చేసుకున్నారు. పట్టణ పురవీధుల గుండా భారీ ఏర్పాట్ల మధ్య జిమజ్జన యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షులు గుజ్జుల సురేందర్‌రెడ్డి ఉత్సవ కమిటీ అధ్యక్షులు బత్తుల శ్రీశైలం, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, రామాలయం అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఊడుగు మల్లేశం, మంచికంటి భాస్కర్‌గుప్తా, దాకోజు యాదగిరి, తాడూరి పరమేస్, ఊడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, రాజపేట అశోక్, మంచికంటి వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ శ్రీనివాస్, పోలోజు భాస్కర్‌చారి, బొడ్డు రాజేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే ఎంతటి పోరాటానికైనా సిద్ధమే

### మరోసారి స్పష్టం చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన సమయంలో తనకు మంత్రి పదవి ఇస్తామన్న మాట వాస్తవం.. ఆలస్యమైనా పర్వాలేదు నేను ఎదురు చేస్తాను.. నాకు ఓపిక ఉంది.. నాకు అన్యాయం జరిగినా పర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగే పని చేసినా నా నిర్ణయం ఎంత దూరమైనా పోతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి ప్రభుత్వంపై తన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆదివారం నారాయణపురంలో ట్రిపుల్ ఆర్‌లో భూములు కల్పోతున్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా ఓ రైతు కుటుంబం నుంచి వచ్చానన్నారు. కాంగ్రెస్ పార్టీట్రిపుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులు తమ గోడును వెల్లబుచ్చుకునేందుకు తొక్కని గడప లేదని, అయినా వారి సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు సాగడం లేదని, రాజగోపాల్‌రెడ్డి గట్టివాడని, కొట్లాడుతాడు అనే అభిప్రాయం మీకు ఉందన్నారు. ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం భూ సేకరణ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో జరిగిందన్నారు. దక్షిణ భాగంలో అలైన్‌మెంట్ ప్రకటించే సమయంలో భూములు కోల్పోతున్న సమాచారాన్ని ప్రభుత్వం ఎమ్మెల్యేలకు తెలియపర్చి వారి సూచలను తీసుకున్న తర్వాత ప్రకటిస్తే బాగుండేదన్నారు. మీలాగే తాను కూడా పేపర్‌లో చూశానన్నారు. అలైన్‌మెంట్ విషయంపై ప్రభుత్వంలోని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అవసరమైతే కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. గతంలో మునుగోడు నియోజవకర్గంకు నిధులు రాకపోతే రాజీనామా చేసి ప్రభుత్వాన్ని మీ కాళ్ల వద్దకు తీసుకువచ్చానని, నా రాజీనామా వల్ల చౌటుప్పల్-సంస్థాన్‌నారాయణపురం రోడ్డు జరిగిందని, చౌటుప్పల్‌కు వంద పడకల ఆస్పత్రి మంజూరు అయ్యిందని, గట్టుప్పల్ మండలం, చండూరు రెవిన్యూ డివిజన్, శివన్నగూడెం రిజర్వాయర్ భూ నిర్వాసితులకు పరిహారం వచ్చిందన్నారు. గతంలో తాను రాజీనామా చేస్తే ఇంత అభివృద్ధి జరిగిందన్నారు. నేను ఉన్న పార్టీ అధికారంలో ఉన్నా తాను లెక్కచేయని, ఎంతటి నిర్ణయానికైనా పోతామన్నారు. రాజగోపాల్‌రెడ్డిని నచ్చ జెప్పడం ఎవ్వరి తరం కాదన్నారు. నేను లాలూచీ పడి సిఎం వద్దకు వెళ్లి పదవి ఇస్తే చప్పుడు చేయకుండా కూర్చోను.. మా రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. ఎక్కడికి అక్కడ ప్రభుత్వ స్తంభిస్తేనే మీ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. తాను 2018లోనే చెప్పా మరోసారి చెబుతున్నా మీ ఇంట్లో సభ్యునిగానే వచ్చా, మీ సమస్యలను పరిష్కరించేందుకు పోరాడేందుకు సిద్ధమన్నారు. ట్రిపుల్ ఆర్ అనేది పెద్ద విషయం, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి భూ నిర్వాసితులకు న్యాయం చేసేందుకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు తదితరులున్నారు.

## మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

చౌటుప్పల్/సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

దేశ ప్రజల సంక్షేమం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ నిరంతరం పాటుపడుతున్నారని, అందులో నెక్ట్స్ జనరేషన్ ఆఫ్ జిఎస్‌టి పేరుతో దీపావళి కానుకగా ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లు జిఎస్‌టిపై సహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం మండలాల బిజెపి మండల కమిటీల ఆధ్వరయంలో ఆదివారం మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లకు ప్రత్యామ్నయంగా బిజెపి ఎదుగుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

చౌటుప్పల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



తెలంగాణలో జాగీర్దారు, భూ స్వాములకు వ్యతిరేకంగా రైతాంగాన్ని, ప్రజలను ఏకం చేసి నిర్వహించిన పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న భువనగిరిలో నిర్వహించే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలకు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, రాగీరు కిష్టయ్య, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, పొట్ట శ్రీను, బోదాసు వెంకటేశం, జక్కిడి దేవేందర్‌రెడ్డి, మహేష్, రతనసం శ్రీకాంత్, మహేష్, బాలగోని బాలరాజు, జంగయ్య, శంకరయ్య, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, రాజు, ఎల్లయ్య, శంకరయ్య, పెంటారెడ్డి, అంజయ్య, బాల్‌రెడ్డి, అంజయ్య, శేఖర్ తదితరులున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ ఎంపికలో వ్యాయామ ఉపాధ్యాయులను మరిచిన విద్యాశాఖ

మేళ్లచెరువు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

గురుపూజోత్సవ కార్యక్రమాలలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల పనితీరు గమనించి 40 మందిని ఉత్తమ గురువులుగా ఎంపిక చేశారు. ఈనెల 9వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉత్తమ అవార్డులను ఈ 40 మంది ఉత్తమ గురువులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేసి ఉత్తమ గురువులను గౌరవిస్తారు. ఎంపిక చేసిన 40 మంది ఉత్తమ గురువులలో ప్రధానోపాధ్యాయులను, స్కూల్ అసిస్టెంట్లను, ఎస్‌జిటిలను ఎంపిక చేసి వ్యాయామ ఉపాధ్యాయులను పూర్తిగా మరిచిపోయారు. గ్రామస్థాయి నుంచి మండల, డివిజన్, జిల్లా, రాష్ట్రం, దేశం, జాతీయ స్థాయిలో విద్యార్థులకు క్రీడల పోటీలు శ్రద్ధగా, ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడారం గమునకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థులను క్రీడారంగంలో ప్రతినిత్యం చదువులతోపాటు సమానంగా ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులను క్రీడారంగం లో తీర్చిదిద్దేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతినిత్యం చాలా కృషి చేస్తున్నారు. క్రీడారంగంలో విద్యార్థులను తీర్చిదిద్దే వ్యాయామ ఉపాధ్యాయులను ఉత్తమ అవార్డు ఎంపికలలో జిల్లా విద్యాశాఖ క్రీడలను, వ్యాయామ ఉపాధ్యాయులను పూర్తిగా మరిచిపోవడంపట్ల క్రీడాకారులు, విద్యార్థులు, విద్యార్థి సం ఘాలు, క్రీడాభిమానులు, అనేక స్థాయిలో ఉన్న ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తూ తక్షణమే ఉత్తమ అవార్డుల ఎంపిక లో కనీసం 10 మంది వ్యాయామ ఉపాధ్యాయులను ఎంపిక చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని క్రీడారంగానికి న్యాయం చేయాలని వ్యాయామ ఉపాధ్యాయులను గౌరవించాలని కోరుతున్నారు.

## కాళోజి గ్రంధాలయానికి కుర్చీలు, పుస్తకాల బహుకరణ



సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామంలోని ప్రజాకవి కాళోజి గ్రంధాలయానికి నల్లగొండ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సభ్యులు గజవెల్లి సత్తయ్య సమకూర్చిన కుర్చీలు, 20 పుస్తకాలను ఆదివారం అందజేశారు. పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లోడ యాదయ్య, గజవెల్లి భాస్కర్‌గుప్తా, అందోజు నర్సింహాచారి, బొద్రగోని రవి, లక్ష్మీ ప్రసన్న, యాదయ్య తదితరులున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన రెండో రోజు నిమజ్జనం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

సిరిసిల్ల పట్టణంలో రెండో రోజు నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఆదివారం భారీ విగ్రహాలనిమజ్జనం మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించారు. నిమర్జనాన్ని త్వరగా ముగిం చుకోవాలని ఉదయం నుండి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే నిర్వాహకులకు సూచించారు. దాదాపు 480 విగ్ర హాలను నిమర్జనం చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం జరిగేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నిమజ్జనం విజయ వంతంగా, ప్రశాంతంగా పూర్త య్యే ందుకు సహకరించిన జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ ఈసందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దుబాయ్ లో బొంకూర్ వాసి మృతి

*గొల్లపల్లి, ప్రభాతవార్త :*

ఉన్న ఊర్లో ఉపాధి కరవై బ్రతుకుతెరువుకై దుబాయ్ కి వలస వెళ్ళిన మండలంలోని బొంకూరు గ్రామానికి చెందిన వలస కార్మికుడు గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. దీంతో బొంకూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సాంబారి స్వామి (52) గల్ఫ్ కార్మికుడు గత 15 సంవత్సరాలుగా దుబాయ్ దేశానికి వలస వెళుతున్నాడు. దుబాయ్ లోని జెబల్ అలీ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. శనివారం రోజు కంపెనీలో విధులు ముగించుకుని గది కి చేరుకున్న స్వామికి హఠాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే హఠాన్మరణం చెందినట్లు మృతుడి మిత్రులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కాగా ఇంకో మూడు నెలల్లో స్వగ్రామానికి వచ్చి స్థిరపడతానని కుటుంబ సభ్యులకు తెలిపాడు. ఇంతలో ఇలాంటి ఘటన జరగటంతో కుటుంబ సభ్యులు శోక సంద్రం లో మునిగిపోయారు మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. స్వామి మృతదేహాన్ని త్వరితగతిన స్వగ్రామానికి తెప్పించాలని బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

## కొండమడుగులో అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం

*బీబీనగర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:*

కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి 12వ వారం జా..నమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విదానాన్ని, ఆశయాలను ప్రజల్లోకి తీసుకొనివెల్లడానికి ఈ జ..నమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని, నేటీ యువత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలని అన్నారు. అంబేద్కర్ తన జా..నంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని అన్నారు.

## కరాటే కుంగ్ ఫూ పోటీల్లో మెరిసిన విజ్ఞాన్ విద్యానికేతన్ స్టూడెంట్లు

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



.కరీంనగర్ లో నిర్వహించిన ఇంటర్నేషనల్ షోలిన్ కుంగ్ పూ!!కరాటే స్టేట్ లెవల్ ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో విద్యార్థుల సత్తా చాటారు. పలు విభాగాల్లో విజ్ఞాన్ విద్యానికేతన్ స్కూల్ (జిల్లెళ్ల) విద్యార్థులు పాల్గొని గోల్డ్, సిల్వర్, బ్రౌంజ్ మెడల్స్ గెలుపొందారు. గోల్డ్ మెడల్స్ బర్ల సాయి ప్రభంజన్, ఇట్టిరెడ్డి సహస్ర, రేగుల సాయి, సిల్వర్ గంధం భార్గవ్, మల్లమారి జయంత్, గంధము దీప్తి, బ్రౌంజ్ బర్ల లోహిత, రేకుల సాహితీ, మల్లమారి అనీష్ లు సాధించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను మాస్టర్ పసుల బాలరాజు, విజ్ఞాన్ విద్యానికేతన్ ప్రిన్సిపాల్ బోల్గాం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత యువ సబర్మతి యూత్ సభ్యులు

*గొల్లపల్లి, ప్రభాతవార్త :*



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని యువ సబర్మతి యూత్ సభ్యులు పేర్కొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో యువ సభర్మతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రతినిధులు తోపాటు, గ్రామస్తులకు తైవాన్ జామ మొక్కలను యూత్ సభ్యులు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షనే లక్ష ్యంగా ఇంటింటికి చెట్టు ఉండాలన్న లక్ష ్యంతో యూత్ సభ్యులు ఏల్పుల కృష్ణ హరి అందజేసిన 500 తైవాన్ జామ మొక్కలతో పాటు, వినాయకుడి ప్రసాదాన్ని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు, గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాటడం వలన కాలుష్యాన్ని నివారించే స్వచ్ఛమైన గాలి పర్యావరణ సమతుల్యతను కాపాడి జీవన వైవిధ్యాన్ని పెంపొందించాలన్నారు. ఈ సందర్భంగా యువ సబర్మతి యూత్ సభ్యులను తహశీల్దార్ ఎండి అబ్దుల్ మజీద్ అభినందించారు. యువత ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువ సబర్మతి యూత్ సభ్యులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాల పరామర్శ

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలములోని వంతడుపుల గ్రామంలో గొడుగు సాయవ్వ, బిజుగ భూమయ్య, దాచారం గ్రామంలో బర్ల చంద్రయ్య, జక్కుల నవీన్ గత కొద్ది రోజుల క్రితం ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబ సభ ్యలను బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో కంచె మహేందర్, ఎల్లంకి శ్రీనివాస్, దండవేని రజనికాంత్, పిండి శ్రీనివాసరెడ్డి, కాట్నపెల్లి రవీందర్ రెడ్డి, గజ్జల శ్రీనివాస్, ఎలుక శాంసన్, గంగు నరేష్, మారవేణి. శ్రీశైలం, గజ్జల రాయమల్లు, సూదుల కిషన్, శ్రీరాముల రవీందర్, కొడిముంజ బాలయ ్య, దాసరి యాదగిరి, కంచె స్వామి, బిట్ల ప్రణయ్, జక్కుల రామచంద్రం, బర్ల శ్రీనివాస్, బిజుగ రంజిత్, భీజుగా తిరుపతి, ఆంజనే యులు, ఆంజనేయులు, కొనేటి కనక లక్ష్మి ్మ, దూలం లక్ష్మి ్మ పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిరిసిల్లలో ఆదివారం వినాయక నిమజ్జన వేడుకలు సిరిసిల్ల మానేరు తీరంలోని బ్రిడ్జి , ప్రేమ్ నగర్ లో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ బోటులో మానేరు నదిలో నిమజ్జన ప్రక్రియను పరిశీలించారు. సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభముగా గణపతి నిమజ్జోత్సవం

*గంభరావుపేట, ప్రభాతవార్త:*

గణపతి నిమజ్జోత్సవం ఆదివారం రాత్రి గంభీరావుపేట వ ండల కేంద్రంలో అంగరంగ వై భవంగా జరిగింది. తొమ్మిది రోజుల గణపతి నవరాత్రి ఉత్స వాల అనంతరం గణపతి నిమజ్జోత్సవం కన్నుల పండుగ వగా సాగింది. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వ రులను స్థానిక చెరువుల్లో నివ ఎజ్జనం చేశారు. ఎలాంటి అవా ంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## జిల్లా,స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా కృష్ణారెడ్డి

*ఎండపల్లి ప్రభాతవార్తఎండపల్లి*

మండలం గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో ఎస్ జి టి ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కె,కృష్ణారెడ్డికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది, వీరికి ఆదివారం రోజున జగిత్యాల జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం 2025 సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జిల్లా స్థాయి అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి ,జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి రాము , ప్రజాప్రతినిధులు, అధికారులు, బోధకులు తదితరులు పాల్గొన్నారు. కాగా గుల్లకోట ప్రాథమిక పాఠశాల లో బోధిస్తున్న తోటి ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి కి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డ్ రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఉపాధ్యాయులు ఎస్ రమాదేవి ఆర్ మాలతి వి ప్రశాంత్ ఎన్ నరేష్ కుమార్ ఎన్ శ్రీలత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లావణ్య గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తు అభినందించారు

## ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

*ధర్మపురి, ప్రభాతవార్త.*



గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి లక్ష ్మణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన టి పి టి ఎఫ్ నాయకులు ఉపాధ్యాయుల, ఆశ్రమ పాఠశాలల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని, ప్రస్తుతం అమలులో ఉన్న డిప్యూటీ వార్డెన్ వ్యవస్థను రద్దు చేయాలని వారు కోరారు. ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, సి ఆర్ టి ల జీతాలను, ఔట్సోర్సింగ్ వర్కర్ల వేతనాలను ప్రతినెల చెల్లించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ బాధ్యులు ఆత్రం భుజంగరావు, భోగ రమేష్, కొక్కుల రామచంద్రం, ఎడ్ల గోవర్ధన్, కనక వెంకటేశ్వరరావు, జ్ఞానేశ్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా పెగడపల్లి మండల ఉపాధ్యాయులు

*పెగడపల్లి, ప్రభాతవార్త*



:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆద్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసింది. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పెగడపల్లి మండలం దోమలకుంట ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు నాగరాజు యాదవ్ , మద్దలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు జూపాక శ్రీనివాస్ ఎంపికయ్యా రు. ఆదివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్మణ్ కుమార్ చేతుల మీదుగా ఉపాధ్యాయులు అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల శాసనమండలి సభ్యులు చిన్నమైల్ అంజిరెడ్డి , కలెక్టర్ సత్యప్రసాద్ , అడిషినల్ కలెక్టర్ లత ,జిల్లా విధ్యాశాఖాదికారి కె.రాము తదితరులు ఉన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల వార్డులు అందుకున్న ఉపాధ్యాయులను పెగడపల్లి మండల విద్యాధికారి ఎమ్. సులోచన, మండల ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# పల్లెలకు పాలన అధికారులు

### మళ్లీ రెవెన్యూ శాఖలోకి పూర్వపు వీఆర్వో ,వీఆర్ఏలు
### నేడు విధుల్లో చేరనున్న జి పి ఓ లు

*భువనగిరి,సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):*



గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న గ్రామస్థాయి పరిపాలనలో కొత్త ఊపిరి నింపుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లాల వారీగా ఎంపికైన గ్రామ పాలన అధికారులు జి పి ఓ లు నేడు విధుల్లో చేరనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో 318 రెవిన్యూ గ్రామాలు ఉండగా 203 క్లస్టర్లుగా జిల్లా అధికార యంత్రాంగం గుర్తించింది . 153 మంది ప్రభుత్వం నిర్వహించిన పరీక్షల్లో అర్హత సాధించారు. ఇందులో ఐదు అభ్యర్థులు జిపిఓగా విధుల్లో చేరడానికి సుముఖత వ్యక్తం చేయడం లేదు. తిరిగి వారు ప్రస్తుతం కొనసాగుతున్న శాఖలోని విధులు నిర్వహించేలా మరో అవకాశం కల్పించాలంటూ శనివారం నిర్వహించిన కౌన్సిలింగ్ లో పాల్గొనకుండా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా జిల్లాలో ప్రస్తుతం 203 క్లస్టర్ ఉండగా కేవలం 148 మంది జీపుఓలు మాత్రమే విధుల్లో నేడు చేరనున్నారు. శనివారం సాయంత్రం జరిగిన కౌన్సిలింగ్ లో సొంత నియోజకవర్గాల్లో విధులు నిర్వహించకుండా ఇతర నియోజకవర్గాల్లో విధుల నిర్వహించేలా మార్గదర్శకాలు ఉండడంతో రాత పరీక్షల్లో సాధించిన ర్యాంకుల ఆధారంగా జిపిఓలు తనకు కేటాయించాల్సిన కష్టాలను ఎంపిక చేసుకొని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. ఇదిలా ఉండగా మారుమూల ప్రాంతమైన గుండాల మండలంలో వాస్తవంగా 10 క్లస్టర్లుగా అధికారులు గుర్తించినప్పటికీ కేవలం ఇద్దరు మాత్రమే విధుల్లో చేరే అవకాశం ఉండడంతో ఒక్కొక్క జిపిఓ పడేసి గ్రామాల్లో విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొన్నది. అదే నల్లగొండ జిల్లాలో మాత్రం 276 క్లస్టర్లు ఉంటే 275 మంది జిపిఓలు విధుల్లో నేడు చేరనున్నారు.పల్లెల్లో పాలన పునరుద్ధరణ..రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కొత్తగా నియమితులైన జిపిఓలు పల్లెల్లో ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, పౌర సమస్యల పరిష్కారం, రికార్డుల నిర్వహణ వంటి కీలక బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటివరకు ఈ పనులు ఎక్కువగా గ్రామపంచాయతీల పరిధిలో సాగుతుండగా, ఇప్పుడు మళ్లీ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోకి మార్పడంతో సమన్వయం పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.రెవెన్యూ వ్యవస్థను పల్లెల్లో బలోపేతం చేయడం..గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికి వేగం పెంచడంతోపాటు భూమి, రేషన్, పింఛన్లు, సంక్షేమ పథకాలపై లబ్ధిదారులకు మరింత సహకారం అందించాల్సి ఉంది.మారు మూల పల్లె ప్రజలు జిపిఓ ల నియామకంపై ఆశాజనకంగా ఎదురుచూస్తున్నారు. ప్రతీ చిన్న పనికీ తహశీల్దార్ కార్యాలయాలు తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు గ్రామంలోనే అధికారులుంటే చాలా వరకు రెవెన్యూ సమస్యలకు పరిష్కారం లభించనుంది.నేడు విధుల్లోకి.. నేడు నియమితులైన జిపిఓలు తహశీల్దార్ల పర్యవేక్షణలో సంబంధిత గ్రామాల్లో విధుల్లో చేరనున్నారు. దీంతో పల్లెల్లో పరిపాలనా వ్యవస్థ మరింత చురుకుగా మారనుందని ప్రభుత్వ అంచనా. కాగా 2022 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం వీఆర్ఓ వ్యవస్థ రద్దు చేయగా 2023 ఆగస్టులో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసింది .నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ధరణి వ్యవస్థను పూర్తిగా రద్దుచేసి తిరిగి గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీ మేరకు గ్రామ పాలన వ్యవస్థ నిర్వాహనకు పచ్చ జెండా ఊపింది.

# యూరియా లభ్యతపై రైతులు ఆందోళన చెందవద్దు

### ఎమ్మెల్యే బీఎల్ఆర్.

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):*



ప్రస్తుత వానకాలం సీజన్ లో రైతులకు అవసరమైన యూరియాను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, అందుకు అవసరమైన చర్యలు తీసుకుని రైతుల డిమాండ్ కనుగుణంగా యూరియా సరఫరా చేసేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉందని దీనిపై రైతులు ఎవరో ఆందోళన చెంద వద్దని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) అన్నారు. యూరియా సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పా క్స్ ముఖ్యకార్య నిర్వాహణాధికారులు, ఇతర అధికారులు ఆదివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల అవసరమైన యూరియా సరఫరా లో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని, దీనిపై ఉపముఖ్యమంత్రి మల్లు భ ట్టు విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యులతో కూడిన ప్రతినిధి బృందం కేంద్ర వ్యవసాయ మంత్రిని కలిసి పరిస్థితిని వివరించిన నేపథ్యంలో రాష్ట్రానికి ప్రతిరోజు 10,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అంగీకరించిందని అందుకు అనుగుణంగానే జిల్లాకు యూరియా అందుతుందని, యూరియా సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని రైతులకు అవసరమైన యూరియాను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. యూరియా ను బ్లాక్ మార్కెట్లో విక్రయించిన, కృత్రిమ కొరత సృష్టించిన చర్యలు తప్పవన్నారు. యూరియా సరఫరా పై అసత్య ప్రచారాలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు పని చేస్తుందన్నారు. ఈ సమాజంలో ఇన్చార్జి ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్. వ్యవసాయ అధికారులు. సీఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు హెల్త్ క్యాంప్ ని సద్వినియోగం చేసుకోవాలి

*బొమ్మలరామారం సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):*




బొమ్మలరామారం మండల ప్రజలు మండలంలోని జలాల్పూర్ హైస్కూల్లో నిర్వహించే మెగా హెల్త్ క్యాంప్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై బుగ్గ శ్రీశైలం ఆదివారం జరిగిన విలేకరి సమావేశంలో తెలిపారు అనంతరం మాట్లాడుతూ వ రాచకొండ సీపీ సుధీర్ బాబు హాజ రవుతున్నట్లు ఆయన అన్నారు పేద ప్రజలు వైద్యానికి ఎక్కువ ఖర్చవుతుందని భయాందోళన గుర్తై వ్యాధి వచ్చిన చూపించుకోలేరని అలాంటి వారికి ఈ హెల్త్ క్యాంప్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు నేడు జరిగే హెల్త్ క్యాంపులో అన్ని రకాల క్యాన్సర్లు గుండె సంబంధించిన వ్యాధులు ఎముకలకు సంబంధించిన వ్యాధులు దంతానికి సంబంధించిన వ్యాధులు కళ్లకు సంబంధించిన వ్యాధులు చూస్తారని ఆయన అన్నారు. మండల ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు...

# వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బలోపేతం కోసం నిరంతరం పాటుపడుతున్నామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణపురంలోని మోడల్ స్కూల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా రూ.62 లక్షలతో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించే విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు మౌళిక సదుపాయాలను కల్పించడం కోసం అధిక నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు మునుగోడు నియోజకవర్గంలో 18 రెసిడెన్షియల్ పాఠశాలల్లో పర్యటించి వ్యక్తిగత ఇంజనీర్లతో పరిశీలన చేయడం జరిగిందని, నివేదికల ప్రకారం తన సొంత నిధులతో పనులు చేయించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన తెలుసుకుని పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణ పట్ల వైద్యులు, సిబ్బంది అప్రమత్తం కావాలన్నారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు బుజ్జి, గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, ఈఈ బాలప్రసాద్, డిఈ శివకుమార్, ఎఈ ధనలక్ష్మీ, కాంట్రాక్టర్ శ్రీనివాస్, పాఠశాల ఎస్‌ఓ శివరంజనీ, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.



# రాయితీపై వ్యవసాయ పనిముట్లకు 15వ తేదిలోపులో దరఖాస్తులు ఇవ్వాలి

*మేళ్లచెరువు సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త*



స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జాకోత్ పద్మ మాట్లాడుతూ 2025..26 సంవత్సరానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వ్యవసాయ పనిముట్లను ఎస్సీ, ఎస్టీ, మహిళ, 5 ఎకరాలలోపు చిన్నకారు, సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీపై పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్లను అందజేయడం జరుగుతుందని, రైతులు ఈనెల 15వ తేదిలోపులో దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. దరఖాస్తు ఫారంతోపాటు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, ట్రాక్టర్‌కు సంబంధించిన పని ముట్లు అయితే ట్రాక్టర్ ఆర్‌సి జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ ఫోటోలు దరఖాస్తులకు జతపరిచి ఇవ్వాలని కోరారు. రైతులకు ఉపయోగం కోసం వ్యవసాయ అభివృద్ది కోసం 1.చేతితో మరియు బ్యాటరీతో మందు కొట్టే పంపులు. 2.పవర్ తైవాన్ స్ప్రేయర్లు, 3.రోటివేటర్లు, 4.విత్తనములు మరియు ఎరువుల డ్రిల్స్, 5.ట్రాక్టర్‌తో దున్నే పనిముట్లు కల్టివేటర్, డిస్కో, ఆర్‌కోనాగలి, దమ్ముచక్రాలు, 6.పొలం గట్టు వరాలు చెక్కే యంత్రాలు, 7.పవర్‌వి డర్స్ట్, 8.బ్రష్ కట్టర్స్, 9. పవర్ ట్రిల్లర్స్, 10. మొక్కజొన్నలు ఒలిచే యంత్రం, 11. వరిగడ్డి కట్టలు కట్టే యంత్రం మొదలైన వ్యవసాయ పనిముట్లు రాయితీల పై కావలసిన రైతులంతా వెంటనే దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.